# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 237 | హైదరాబాద్ | శుక్రవారం 13-03-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు.. తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు



## తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

- ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్న డీజీపీ శివధర్ రెడ్డి
- ముగ్గురు పేర్లతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి కమిటీ
- జాబితాలో సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా

11లో

## రేవంత్ రెడ్డి చేతులమీదుగా 'అల్లు సినిమాస్' ప్రారంభం

- ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అల్లు రామలింగయ్య విగ్రహానికి నివాళులర్పించిన సీఎం
- అల్లు అరవింద్, అల్లు అర్జున్‌లతో కలిసి మల్టీప్లెక్స్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ఈ నెల 19 నుంచి సినిమాల ప్రదర్శన

11లో






## తెలంగాణలో ఒంటిపూట బడులు..

11లో

- ఈ నెల 15 నుంచి కొత్త వేళలు
- వేసవి తాపం దృష్ట్యా తెలంగాణలో ఒంటిపూట బడుల నిర్వహణ
- ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు మారిన పనివేళలు
- ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు
- పదో తరగతి ప్రత్యేక క్లాసులు యథాతథంగా కొనసాగింపు
- అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తించనున్న నిబంధనలు

## 'హర్మూజ్'ను సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు!

- ఇరాన్ విదేశాంగ మంత్రితో జైశంకర్ చర్చలతో సానుకూల పరిణామం
- యుద్ధం మొదలైన తర్వాత హర్మూజ్ దాటిన తొలి భారత నౌక
- సౌదీ నుంచి ముంబై చేరిన ఆయిల్ ట్యాంకర్ షిప్

11లో






11లో

## రూ.22 వేల పెట్టుబడితో రూ.3.5 లక్షల ఆదాయం

- ఈ వీడియో నకిలీదని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం వెల్లడి
- ఆ వీడియోల కింద ఇచ్చిన లింక్స్‌పై క్లిక్ చేయవద్దని సూచన
- మోదీ మాట్లాడుతున్నట్లుగా ఉన్నది ఏఐ జనరేటెడ్ వీడియో అని వెల్లడి

## దేశంలోనే తొలి అటానమస్ షిప్ యార్డ్... జువ్వలదిన్నెలో శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్

- నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో అటానమస్ షిప్ యార్డ్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- సాగర్ డిఫెన్స్ సంస్థ తొలి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి
- వెయ్యి మందికి పైగా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు
- ఏపీని మారిటైం రోబోటిక్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- 2026 నవంబర్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం

11లో






## నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజులు.. గ్యాస్ బుకింగ్ వ్యవధిపై కేంద్రం కీలక నిర్ణయం

11లో

- ఇరాన్ యుద్ధంతో తీవ్రమైన వంటగ్యాస్ కొరత
- గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు పెరిగిన బుకింగ్ గ్యాప్
- రెండు సిలిండర్ల మధ్య వ్యవధిని పెంచిన కేంద్ర ప్రభుత్వం
- పట్టణాల్లో కొనసాగనున్న పాత 25 రోజుల నిబంధన
- రెట్టింపు ధరకు అమ్ముడవుతున్న కమర్షియల్ సిలిండర్లు

## జిల్లాలను ప్రమోట్ చేయండి.. పెట్టుబడులను ఆకర్షించండి

- పెట్టుబడుల ఆకర్షణకు కలెక్టర్లకు సీఎం చంద్రబాబు 3సీ ఫార్ములా
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కలెక్టర్లకు ర్యాంకులు ఇస్తామని ప్రకటన
- విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు ప్రత్యేక ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి

11లో



భారతశక్తి®

# 13 ఏళ్ల నరకయాతనకు సుప్రీం విముక్తి

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కారుణ్య మరణాలు ఇటీవల పెరుగుతున్నాయి. కారణం ఏదైనా కారుణ్య మరణం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు. విచారణ తర్వాత చాలా వరకు తిరస్కరణకు గురవుతున్నాయి. అయితే కొన్నింటిని మాత్రం కోర్టు కూడా అంగీకరిస్తోంది తాజాగా 13 ఏళ్లుగా కోమాలో ఉన్న 32 ఏళ్ల హరీశ్ రాణాకు సుప్రీంకోర్టు కారుణ్య మరణం అనుమతించడం భారత న్యాయ చరిత్రలో చారిత్రాత్మక సంఘటనగా నమోదైంది. అతడికి ప్రాణాధార చికిత్స వ్యవస్థలను తొలగించడానికి సుప్రీం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దేశంలో ఈ విధానానికి మొదటి సారి ఇచ్చిన అనుమతి.ఓ మనిషి కారుణ్య మరణానికి అనుమతినిచ్చింది. 12 సంవత్సరాలకు పైగా కోమాలో ఉన్న 31 ఏళ్ల వ్యక్తికి సుప్రీంకోర్టు బుధవారం పాసివ్ యుథనేషియా మంజూరు చేసింది. అతని కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించాలిన సుప్రీంకోర్టు ఆదేశించింది. పాసివ్ యుథనేషియా అనేది ఒక రోగిని ఉద్దేశపూర్వకంగా ప్రాణాలతో ఉంచడానికి అవసరమైన లైఫ్ సపోర్ట్. ఇతర చికిత్సను నిలిపివేయడం ద్వారా చనిపోవడానికి అనుమతించే ప్రక్రియ.ఘజియాబాద్‌కు చెందిన 31 ఏళ్ల హరీష్ రాణాకు దేశ అత్యున్నత న్యాయస్థానం నిష్క్రియాత్మక కారుణ్య మరణాన్ని మంజూరు చేసింది. తన కొడుకు మరణాన్ని కోరుతూ తండ్రి సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకున్నాడు. న్యాయమూర్తులు జెబి పార్దివాలా, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.అనాయాస మరణం కోరుతూ దాఖలైన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ, జస్టిస్ జె.బి. పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. “దేవుడు మనిషిని జీవితాన్ని అంగీకరిస్తున్నాడా లేదా అని అడగడు, జీవితాన్ని అతనే తీసుకోవాలి.” అని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా మంచం పట్టిన 31 ఏళ్ల హరీష్ రాణాకు ఇప్పుడు కారుణ్య మరణం మంజూరు కానుంది. గౌరవప్రదమైన మరణ హక్కును గుర్తిస్తూ 2018 కామన్ కాజ్ నిర్ణయం తర్వాత కారుణ్య మరణం అనేది మొదటి న్యాయపరమైన నిర్ణయం. తన తీర్పును వెలువరించే ముందు, హరీష్ కోలుకునే అవకాశం లేదని తేల్చిన రెండు కోర్టు నియమించిన వైద్య బోర్డుల నివేదికలను ధర్మాసనం పరిశీలించింది.ఘజియాబాద్‌లోని రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివసించే హరీష్ తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం, అతను 12 సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యాడు. అతనికి ద్రవ ఆహారం మాత్రమే ఇస్తున్నారు. 2013లో తన ఇంటి నాల్గవ అంతస్తు నుంచి పడిపోవడంతో హరీష్ రాణా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దశాబ్ద కాలంగా కోమాలో ఉన్నాడు. వైద్య చికిత్సను ఉపసంహరించుకునేలా హరీష్‌ను పాలియేటివ్ కేర్‌లో చేర్చాలని ధర్మాసనం ఎయిమ్స్‌ను ఆదేశించింది. అతని గౌరవాన్ని కాపాడుకోవడానికి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ ఉపసంహరణ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.తీర్పు వెలువరించే ముందు హరీష్ రాణా తల్లిదండ్రులను కలవాలని సుప్రీంకోర్టు కోరిక వ్యక్తం చేసింది. ఢిల్లీకి చెందిన ఎయిమ్స్‌కు చెందిన సెకండరీ మెడికల్ బోర్డ్ ఆఫ్ డాక్టర్లు దాఖలు చేసిన హరీష్ రాణా మెడికల్ రిపోర్టుతో కూడిన నివేదికను చూసి, అది విచారకరమైన నివేదిక అని పేర్కొంది. రోగి పరిస్థితిని పరిశీలించిన తర్వాత, ప్రాథమిక వైద్య బోర్డు అతను కోలుకునే అవకాశం చాలా తక్కువ అని తేల్చి చెప్పింది. డిసెంబర్ 11న, ప్రాథమిక వైద్య బోర్డు నివేదిక ఆ వ్యక్తి పరిస్థితి చాలా విషమంగా ఉందని సూచించిందని సుప్రీంకోర్టు పేర్కొంది. 2023లో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, రోగికి కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించడంపై నిపుణుల అభిప్రాయాన్ని పొందడానికి ప్రాథమిక, ద్వితీయ మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడం తప్పనిసరి అయ్యింది. అరుణాకు కారుణ్య మరణం అనుమతించాలని జర్నలిస్ట్ పింకీ విరాణి సుప్రీంకోర్టులో 2011లో పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు చికిత్సను నిలిపివేసి సహజ మరణం (పాసివ్ యూతనేషియా) అనుమతించాలని నిర్ణయించింది, కానీ బాధితుడి తల్లిదండ్రులు, భాగస్వామి లేదా సన్నిహితుల అనుమతి తప్పనిసరిగా నిర్దేశించింది. ‘నెక్సట్ ఫ్రెండ్‘గా పింకీని నిరాకరించి, ఆసుపత్రి సిబ్బందిని సూరిగా నియమించింది, వారు చికిత్స నిలిపివేయడానికి ఒప్పుకోకపోవడంతో పిటిషన్ తిరస్కరించబడింది. నాలుగు దశాబ్దాలుగా జీవచ్ఛవం వల్ల ఉన్న అరుణా 2015లో న్యుమోనియాతో మరణించిందిఅరుణా కేసు ఆధారంగా 2018లో సుప్రీంకోర్టు ‘గౌరవప్రద మరణం‘ను ప్రాథమిక హక్కుగా గుర్తించి పాసివ్ యూతనేషియాను అధికారికంగా చట్టబద్ధం చేసింది. హరీశ్ రాణా (ఇంజినీరింగ్ విద్యార్థి) 2013లో చండీగఢ్ యూనివర్సిటీ హాస్టల్ నాలో అంతస్తు బాల్కనీ నుంచి పడిపోయి తలకు తీవ్ర గాయం కారణంగా 13 ఏళ్లు కోమాలో ఉన్నాడు. తల్లిదండ్రులు సుప్రీంకోర్టుకు అనేక సంవత్సరాలు పిటిషన్ చేసిన తరువాత, వైద్య నివేదికల ఆధారంగా మార్చి 2026లో చికిత్స తొలగించడానికి అనుమతించింది, ఇది అరుణా మార్గదర్శకాల ప్రకారం మొదటి సారిగా ఇచ్చిన తీర్పుప్రస్తుత కేసులో చికిత్స నిలిపివేత ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం తన నిర్ణయంలో పేర్కొంది. ప్రాథమిక , ద్వితీయ బోర్డులు నిలిపివేతను నిర్ధారించిన తర్వాత, కోర్టు జోక్యం అవసరం లేదు. ఇది మొదటిది కాబట్టి, ఈ విషయాన్ని కోర్టుకు సూచించడం సముచితంగా పరిగణించకూడదని ధర్మాసంన పేర్కొంది. రోగులకు చికిత్స నిలిపివేత ప్రక్రియ మానవీయంగా ఉండాలి, దీనికి ఒక క్రమబద్ధత అవసరమని సుప్రీంకోర్టు తెలిపింది.

# ఈ సారి వారసులకు షాక్ తప్పదా

తిరుపతి, మార్చి 12,

2024లో ఘోర పరాజయం. ఆల్‌మోస్ట్ వైసీపీ శూన్యం నుంచి తిరిగి బౌన్స్ బ్యాక్ కావాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయోగాలు చేసే పరిస్థితి లేదంటున్నారట వైసీపీ అధినేత జగన్. నియోజకవర్గాలపై పట్టున్న నేతలు..రాజకీయంగా అనుభవం ఉన్న లీడర్లు, కుల బలం ఉన్న నేతలకే మళ్లీ టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారట. కానీ చాలామంది నేతలు..వయోభారమనో..తాము యాక్టీవ్‌గా ఉన్నప్పుడే వారసులను రాజకీయాల్లోకి తేవాలని ఆశపడుతున్నారట. అందుకే తమ కొడుకు, కూతురుకు టికెట్ కావాలని ఇప్పటినుంచే అర్జీలు పెట్టుకున్నారట. ఇలా వైసీపీలో చాలామంది లీడర్ల వారసులు రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారట.2024లోనే టికెట్ ఆశించిగా కొందరికి తప్ప..మిగతా చోట్ల తండ్రులనే రంగంలోకి దించారు. కొన్ని చోట్ల అధినాయకత్వాన్ని మెప్పించి ఒప్పించి కొందరు లీడర్లు తమ వారసులకు టికెట్లు ఇప్పించుకున్నా పరాభావం తప్పలేదు. దాంతో వైసీపీ హైకమాండ్ ఆలోచనలు మారాయని అంటున్నారు. ఈసారి ఎన్నికలు 2024 కంటే ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అని వైసీపీ పెద్దలు భావిస్తున్నారట. దాంతో వారసులకు నో చాన్స్ అన్న చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో జోరుగా సాగుతోందని చెబుతున్నారు.గత ఎన్నికల్లో తిరుపతి నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అలాగే చంద్రగిరి నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మచిలీపట్నం నుంచి పేర్ని కిట్టూ పోటీ చేసినా గెలవలేకపోయారు. దాంతో ఈసారి వీరి ప్లేస్ లో తండ్రులనే పోటీకి రెడీ కావాలని వైసీపీ హైకమాండ్ సూచించిందని అంటున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరిగి యాక్టివ్ అయ్యారని చర్చించుకుంటున్నారు. భూమన పార్టీ నేతలతో కూడా ఎక్కువగా సమావేశాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని కూడా సంకేతాలు ఇస్తున్నారట.తన కుమారుడికి రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని వైసీపీకి రాబోయే ఎన్నికలు కీలకం కావడంతో తానే పోటీకి సిద్ధమవుతున్నానని చెబుతున్నారట. ఇక మాజీ మంత్రి పేర్ని నాని అయితే మచిలీపట్నంలో తన కుమారుడినే పోటీకి పెట్టాలని చూస్తున్నారట. చెవిరెడ్డి భాస్కరరెడ్డి అదే ఆలోచనలో ఉన్నారని..మరోసారి మోహిత్‌రెడ్డినే బరిలోకి దించబోతున్నారట.వీళ్లు ఆల్రెడీ పోటీ చేసి ఓడిన నేతలు. వాళ్లకు టికెట్ ఇచ్చేందుకు వైసీపీ అధిష్టానం సుముఖంగా లేదంటున్నారు. అలాంటిది మరికొందరు నేతలు రాబోయే ఎన్నికల్లో తమ కూతురు, లేదా కొడుకును బరిలోకి దింపాలనుకుంటున్నారు. అయితే కీలక స్థానాలలో తండ్రులే పోటీ పడితే మంచి రిజల్ట్స్ వస్తాయన్నది వైసీపీ హైకమాండ్ ఆలోచనగా చెబుతున్నారు. ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ తన కుమారుడు బొత్స సందీప్‌ను చీపురుపల్లి నుంచి దించాలని అనుకుంటున్నారట. అలాగే మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తన కుమార్తెకి టికెట్ కోరబోతున్నారట. శ్రీకాకుళంలో ధర్మాన సోదరులు తమ కుమారులనే పోటీకి దించే యోచనలో ఉన్నారని తెలుస్తోంది.అయితే జగన్ వీరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది. వారసులకు టికెట్ ఇవ్వడం పక్కన పెట్టి..సీనియర్ లీడర్లను ఎంపీలుగా బరిలోకి దించాలనేది జగన్ ఆలోచనగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పోటీ చేసి ఓడిన వారసులకు మళ్లీ టికెట్ దక్కేనా? కొత్తగా వారసులకు సీటు ఇచ్చేందుకు జగన్ ఓకే చెప్తారా? అనేది ఇప్పటికైతే తేలని అంశంగా ఉంది. అయితే అధికారంలో ఉన్న టీడీపీ నెమ్మదిగా సీనియర్లను సైడ్ చేస్తూ యంగ్ లీడర్లకు అవకాశాలు ఇస్తుంటే.. వైసీపీ మాత్రం సీనియర్లను వదలకూడదని పట్టుదలగా ఉండటం ఆసక్తికరంగా మారింది.

# ఆస్పత్రులలో ఏఐ సాయంతో వైద్య సేవలు

గుంటూరు మార్చి 12,

ఏపీ ప్రభుత్వం ఏఐ సాయంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 18 ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 పరికరాల ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద సరికొత్త ఆవిష్కరణల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు తక్కువ సమయంలో వ్యాధులు ఖరారు చేయడం, అత్యుత్తమ వైద్యం అందిచొచ్చని చెబుతున్నారు అధికారులు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 స్టార్టప్ సంస్థలతో కలిసి వైద్య పరీక్షలు, ఇతర సేవల్ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏఐ సేవలతో అతి తక్కువ సమయంలో వ్యాధి నిర్ధారణ, రోగులకు చికిత్స అందించే సమయం కూడా ఆదా అవుతుందంటున్నారు. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రులు.. పార్వతీపురం, రాజానగరం, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, సత్తెనపల్లి ప్రాంతీయ ఆసుపత్రి, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో ఈ సేవల్ని ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా వీటి ఫలితాలను విశ్లేషించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదక ఇస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు.వ్యాధుల్ని ప్రాథమిక పరీక్షలతో గుర్తించి.. తక్కువ సమయంలో మెరుగైన వైద్యసేవలు అందించొచ్చు. డాక్టర్లు, పేషెంట్ల మధ్య సంభాషణ రికార్డు చేస్తారు ఏఐ అప్లికేషన్ల సాయంతో పరీక్షలు చేసి ప్రాథమిక దశలోనే సమస్యల్ని గుర్తిస్తున్నారు. ఆయా ఆస్పత్రుల్లో క్యాన్సర్ గుర్తింపు, క్షయను గుర్తించడానికి, షుగర్, కిడ్నీ, థైరాయిడ్, రక్తపరీక్షలు కూడా ఏఐ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. గుండె సమస్యలు, ఐసీయూలో ఉన్నవారికి బీపీ, పల్స్, టెంపరేచర్, ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షణ లాంటి మరికొన్ని చోట్లో అందుబాటులో ఉన్నాయి. ఏఐ సాయంతో ఏపీ ప్రభుత్వం వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు మంత్రి సత్యకుమార్. రాష్ట్రంలో ఎంపి క చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకేసారి 40 పరికరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.

విశాఖపట్నంలో ‘పింక్ సఖి శారీ వాక్’ నిర్వహించారు.. క్యాన్సర్‌పై అవగాహన కలిగించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ వాక్‌ను రాహుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు బీచ్ రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వాక్‌కు సినీ నటి, లైఫ్ ఎగైన్ సంస్థ వ్యవస్థాపకురాలు గౌతమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఈ అవగాహన ర్యాలీలో నగరానికి చెందిన మహిళలు భారీగా పాల్గొన్నారు.

# ఏపీలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

నెల్లూరురు మార్చి 12,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే రోజుల్లో పౌర సేవల్ని త్వరగా అందించేందుకు, సంక్షేమ పథకాల అమలుకు ఫ్యామిలీ కార్డు (ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) విధానం అమలు చేయనున్నారు. అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో త్వరలోనే ఫ్యామిలీ కార్డు (స్మార్ట్ కార్డ్) విధానం తీసుకొస్తున్నామన్నారు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్. ఈ కార్డుతో సంక్షేమ పథకాలను అనుసంధానం చేస్తారని.. ఈ మేరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్డుతో సూపర్ సిక్స్ పథకాలను కనెక్ట్ చేస్తామంటున్నారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానం చేశామన్నారు పీయూష్ కుమార్.ఏపీ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొస్తోంది.. ఫ్యామిలీ స్మార్ట్ కార్డును జారీ చేయాలని నిర్ణయించింది. ఈ కార్డులో 26 అంశాలతో (ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్–రూరల్ ప్రాపర్టీ వంటి వివరాలు) డేటాబేస్ రూపొందించనున్నారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉండగా.. ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటా బేస్ సిద్ధం చేస్తామంటున్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించేలా ప్లాన్ చేశారు అధికారులు. ఈ ఫ్యామిలీ కార్డును క్యూఆర్ కోడ్‌తో రూపొందించనున్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన ఆ కుటుంబానికి సంబంధించిన సమాచారం తెలుస్తుంది.. కుటుంబానికి సంబంధించిన పత్రాలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు అంటున్నారు.ఏపీ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలనలో భాగంగా ఈ ఫ్యామిలీ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించేందుకు, పౌర సేవలు కూడా సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న ఇబ్బందులు కూడా ఈ విధానం ద్వారా పరిష్కారం అవుతాయి అంటున్నారు. అంతేకాదు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా ప్లాన్ చేస్తారు. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా ప్రభుత్వం రూపొందించింది.

# పాదయాత్రకు పక్కా ప్లాన్

విజయవాడ, మార్చి 12,

దయాత్రకు గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. గతంలో ఆయన 16 నెలల పాటు పాదయాత్ర చేశారు. ఈసారి మాత్రం 18 నుంచి 20 నెలల సమయం పట్టే అవకాశం ఉంది ఆయన పాదయాత్రకు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారు. అయితే ఈ పాదయాత్ర మునుపటి మాదిరిగా కొనసాగే అవకాశం లేదు. ఎందుకంటే పాదయాత్ర అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. అందుకే ఈసారి ఒక ప్లాన్ చేస్తున్నారట. ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలన్న ఆలోచనతో ఉన్నారట. నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్న సమాచారం ఉంది. పాదయాత్ర చేసే సమయానికి పునర్విభజన అనేది ఒక కొలిక్కి రానుంది. తద్వారా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించనున్నారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా పాదయాత్ర బాధ్యతలను వారికి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది.

2017లో పాదయాత్ర ప్రారంభించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ప్లీనరీ నిర్వహించి పాదయాత్ర మొదలు పెడుతున్నట్లు ప్రకటన చేశారు. నవరత్నాలు ప్రకటించారు. పనిలో పనిగా వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. కానీ ఈసారి మాత్రం ఎటువంటి ప్రకటనలు ఉండవని తెలుస్తోంది. నేరుగా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించి పాదయాత్ర మొదలు పెడతారని తెలుస్తోంది. తద్వారా ముందుగానే టికెట్ల విషయంలో క్లారిటీ ఇస్తే నేతలు బాగా కష్టపడుతారు అనేది ఒక అంచనాగా తెలుస్తోంది. అభ్యర్థులను ముందుగా ప్రకటించడం ద్వారా ఒక ఊపు తేవాలని చూస్తున్నారు. పైగా పాదయాత్రకు ఎటువంటి అడ్డంకులు ఉండకుండా చేయాలని భావిస్తున్నారు.2023లో లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఆ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని సృష్టించారు. అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు పాదయాత్రలో మైకులను సైతం తీసుకుపోయారు. వాహనాలను సైతం పట్టుకుపోయారు. పోలీసుల రక్షణ లేకుండా పోయింది. చివరకు లోకేష్ పాదయాత్రను మరింత డామేజ్ చేసేందుకు సోషల్ మీడియా సైన్యం కూడా రంగంలోకి దిగింది. ఎవరు టిడిపి నేతలు తెలుసుకోలేని పరిస్థితి అప్పట్లో పాదయాత్రలో ఉండేది. దానిని తట్టుకొని పాదయాత్రను పూర్తి చేయగలిగారు లోకేష్. ఇప్పుడు కచ్చితంగా ఆ పరిస్థితి జగన్మోహన్ రెడ్డికి సైతం ఉంటుంది. మరి ఆయన తట్టుకొని నిలబడగలరా అన్నది చూడాలి.కళ్ళముందు బలమైన అధికారపక్షం ఉంది. గతంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి విడివిడిగా ఉండేవి. తెలుగుదేశం ప్రభుత్వం సైతం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దారి పొడవునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులకు పార్టీ రంగులు వేసేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు గుర్తుగా వైసీపీ రంగులు వీరవిహారం చేశాయి. అయితే ఈసారి అది వర్కౌట్ కాదు. ఎందుకంటే ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి పెడుతుంది. కేంద్ర ప్రభుత్వం సైతం కలుగజేసుకుంటుంది. అటువంటి చర్యలను మూడు పార్టీలు అడ్డుకుంటాయి కూడా. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర పై అనేక రకాల సందేహాలు ఉన్నాయి. వీటికి తోడు అనేక పాత కేసులు తెరపైకి వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ చాలా ఇబ్బందికరమే. మరి జగన్మోహన్ రెడ్డి ఎలా అధిగమిస్తారో చూడాలి.

# మెజారిటీ మంత్రులకు ఉద్వాసన.. ఈ ఐదుగురిక ఛాన్స్..

విజయవాడ, మార్చి 12,

రాజకీయాలు అన్నాక రకరకాల రూమర్లు వస్తుంటాయి. ముఖ్యంగా సర్వే సంస్థలు కొన్ని అంచనాలు వెల్లడిస్తుంటాయి.. అయితే అలా ఫలితాలు విడుదల చేసిన సర్వే సంస్థల విశ్వసనీయత బట్టి అవి ఆధారపడి ఉంటాయి. నమ్మాలా వద్దా అనేది ఎదుటి వ్యక్తి నమ్మకం బట్టి ఉంటుంది. అయితే తాజాగా సర్వేలు నిర్వహించే రైజ్ సంస్థ నిర్వాహకుడు ప్రవీణ్ పుల్లట రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగాదికి కానీ.. తరువాత కానీ మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోకి ఓ ఐదుగురిని తీసుకోవడం ఖాయమని చెప్పుకొస్తున్నారు. ఆయన పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. విపరీతంగా వైరల్ అవుతుంది.2024 జూన్ 4న ఫలితాలు వచ్చాయి. అదే నెల 12న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఓ 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. పవన్ కళ్యాణ్ కీలకమైన నాలుగు శాఖలకు మంత్రి బాధ్యతలు తీసుకోవడంతో పాటు డిప్యూటీ సీఎం హోదా కూడా తీసుకున్నారు.. అయితే ఖాళీగా ఉన్న మంత్రి పదవి ఎమ్మెల్సీ నాగబాబుతో భర్తీ చేయనున్నారు. అదే సమయంలో కొత్తగా ఓ ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. ప్రవీణ్ పుల్లట ఇదే విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ బెందాళం అశోక్, పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, వేమిరెడ్డి లను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని డాక్టర్ ప్రవీణ్ పుల్లట వెల్లడించారు.ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బెందాళం అశోక్ ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు. సౌమ్యుడుగా పేరు ఉంది. ఈసారి ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఒకవైపు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని సమాచారం. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు శ్రీనివాస్. మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించిన చివరి నిమిషంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. విస్తరణలో ఆయనకు తప్పకుండా ఛాన్స్ ఇస్తారని ప్రవీణ్ పుల్లట చెబుతున్నారు. అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు సైతం ఛాన్స్ ఉండనుంది. ఇప్పటికీ ఆయన సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పదవి చేపట్టారు. మరోవైపు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఛాన్స్ ఇస్తారని చెబుతున్నారు. ఆయన చంద్రబాబుతో పాటు లోకేష్ కు సన్నిహితుడు. పార్టీకి విలువైన సేవలు అందించారు. మరోవైపు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఛాన్స్ తప్పకుండా దక్కుతుందని చెబుతున్నారు. ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు.

# మళ్లీ స్టాలినే...విజయ్ ప్రభావం నామమాత్రమే అంటున్న సర్వేలు

చెన్నై, మార్చి 12,

2024 సార్వత్రిక ఎన్నికలలో కూటమి సాధించిన విజయం ఒక చరిత్ర. దాదాపుగా 58 శాతం ఓటింగ్ తో తిరుగులేని మెజారిటీ తో ఈ ఎన్నికల్లో గెలిచింది. జనసేన పార్టీ అయితే నూటికి నూరు శాతం పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచి హిస్టరీ క్రియేట్ చేసింది. 164 స్థానాలతో సీఎం గా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. అయితే వీళ్లకు ఈ రేంజ్ విజయం లభిస్తుందని ఎగ్జిట్ పోల్స్ పూర్తి అయిన రోజులకు కేకే అనే పొలిటికల్ అనలిస్ట్ చెప్పడం అప్పట్లో హాట్ టాపిక్ అయ్యింది. మొదట్లో ఎవ్వరూ ఈ సర్వే ని నమ్మలేదు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు ఆయన చెప్పినది తూచా తప్పకుండ జరగడంతో ఒక్కసారిగా అందరూ షాక్ కి గురయ్యారు. 'కేకే సర్వేస్' పేరు నేషనల్ లెవెల్ లో మారుమోగిపోయింది.అయితే ఈయన త్వరలోనే తమిళనాడు లో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తన టీం తో సర్వే ని నిర్వహించగా, ఆ ఫలితాలను నేడు తెలిపాడు. ఆయన చెప్తున్న లెక్కల ప్రకారం చూస్తే , ప్రస్తుతం అధికారం లో ఉన్న డీఎంకే మరోసారి 41.5 శాతం ఓటింగ్ తో అధికారం లోకి రాబోతుందని తెలుస్తోంది. అదే విధంగా అన్నా డీఎంకే పార్టీ కి 36.2 శాతం ఓటింగ్ వస్తుందని చెప్పుకొచ్చాడు. ఇక తమిళనాడు లో సూపర్ స్టార్ గా ఒక వెలుగు వెలుగుతున్న సమయంలోనే సినిమాలకు గుడ్ బై చెప్పి రాజకీయాల్లోకి టీవీకే పార్టీ ద్వారా ఎంట్రీ ఇచ్చిన విజయ్ కి 13.6 శాతం ఓటింగ్ వచ్చే అవకాశం ఉందని , అదే విధంగా పార్టీ కి 7.9 ఓటింగ్ వస్తుందని చెప్పుకొచ్చాడు . ఈ సర్వే ని బూత్ స్థాయి అంచనాలతో శాస్త్రీయ పరిశోధన పద్దతులతో చేపట్టినట్టు కేకే చెప్పుకొచ్చాడు.అయితే విజయ్ పార్టీ కి మొదటి ఎన్నికల్లోనే డబుల్ డిజిట్ ఓటింగ్ శాతం నమోదు అవ్వడబోతుండడం అనేది చిన్న విషయం కాదు. మెగాస్టార్ చిరంజీవి తర్వాత రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఏ సూపర్ స్టార్ పార్టీ కి కూడా డబుల్ డిజిట్ ఓటింగ్ రాలేదు. అలాంటిది విజయ్ కి ఆ రేంజ్ ఓటింగ్ ఉండడం అనేది ఆ పార్టీ కి శుభ పరిణామమే. అయితే రీసెంట్ గా విజయ్ చుట్టూ జరిగిన కొన్ని సంఘటనలు ఆయన ఓటింగ్ పై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని కేకే చెప్పుకొచ్చాడు. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతుంది అనేది.

# స్పీకర్ నిర్ణయం పై గుర్రు.. గుర్రు...

హైదరాబాద్, మార్చి 12 (

తెలంగాణ రాజకీయాల్లో నైతిక విలువలు ఇప్పుడు ఒక 'జోక్'గా మారిపోయాయి. ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పును గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ ప్రలోభాలకో , వ్యక్తిగత ప్రయోజనాలకో తలొగ్గి పార్టీలు మారడం పరిపాటిగా మారింది. అయితే, ఈ ఫిరాయింపుల కంటే దారుణమైన విషయం ఏమిటంటే.. తాము పార్టీ మారలేదని, ఇంకా పాత పార్టీలోనే ఉన్నామని ఆయా నాయకులు బుకాయించడం. ప్రజల కళ్లకు స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవాలను కప్పిపుచ్చుతూ ఆడుతున్న ఈ దేవతా వస్త్రాల నాటకం రాజకీయ పతనానికి పరాకాష్టగా నిలుస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పదిమంది ఎమ్మెల్యేలు కండువా మార్చి కాంగ్రెస్‌లో చేరిన విషయం రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలుసు. వారు కాంగ్రెస్ వేదికలపై కనిపించారు, ప్రభుత్వ నిర్ణయాల్లో భాగస్వాములయ్యారు. రాజకీయంగా ఆ పార్టీ విజయం కోసం పని చేశారు. కానీ, సాంకేతిక అంశాలను సాకుగా చూపిస్తూ వారెవరూ పార్టీ మారలేదని స్పీకర్ కార్యాలయం ప్రకటించడం సామాన్య ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి గెలిచి, కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్ వంటి వారు కూడా పార్టీ మారలేదని చెప్పడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిహసించడమేనన్న అభిప్రాయం సహజంగానే వస్తోంది. చట్టంలోని లొసుగులను వాడుకుని అనర్హత వేటు నుంచి తప్పించుకోవచ్చు కానీ, ప్రజా కోర్టులో ఎలా సమర్థించుకుంటారన్న ప్రశ్న వస్తోంది. ఈ ఫిరాయింపుల పర్వంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వ్యవహారం మరో ఆసక్తికర మలుపు. కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, స్థానిక నాయకత్వం నుంచి ఎదురైన తీవ్ర వ్యతిరేకత, పార్టీలో ఇమడలేక పోవడం వంటి కారణాలతో ఆయన మళ్లీ వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఇది కేవలం ఒక్క ఎమ్మెల్యే సమస్య మాత్రమే కాదు, ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ , ఓటర్ల మనోభావాలను అధికార పార్టీ ఎంతలా విస్మరిస్తుందో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. అనుకోవచ్చు. జగిత్యాలలోనూ సమస్య తీవ్రంగా ఉంది. ఫిరాయింపులు ఉన్న అన్ని చోట్లా ఇదే సమస్య. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ అనర్హత వేటు చట్టం ఉద్దేశం ఫిరాయింపులను అరికట్టడం. కానీ, నేటి రాజకీయాల్లో ఆ చట్టమే ఫిరాయింపుదారులకు రక్షణ కవచంగా మారుతోంది. మేము పార్టీ మారలేదు, కేవలం ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాం అనే సాకులు నైతికంగా పతనమైన నాయకత్వానికి నిదర్శనం. ధైర్యంగా పార్టీ మారినట్లు చెప్పుకోలేని స్థితిలో ఉన్న ఈ ప్రజాప్రతినిధులు, రేపు ఎలా ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతారనేది పెద్ద ప్రశ్న. తమ ఓటును వస్తువుగా మార్చి, అంగడిలో సరుకులా పార్టీలను మారుతున్న నేతలను ప్రజలు ఎల్లకాలం సహిస్తారని అనుకోవడం భ్రమ. చట్టం ముందు గెలిచినా, ప్రజల మనసుల్లో వీరు 'అనర్హులు'గానే ముద్ర పడిపోతున్నారు. గతంలో ఫిరాయింపులను ప్రోత్సహించిన పార్టీలు కాలక్రమేణా భారీ మూల్యాన్ని చెల్లించుకున్న చరిత్ర మన కళ్లముందే ఉంది. ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న ఈ విలువల లేని రాజకీయం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉంది.

# కోర్టులపైనే గులాబీ ఆశలు

హైదరాబాద్, మార్చి 12,

ఎట్టకేలకు..ఊహించని ట్విస్ట్ ఇచ్చారు స్పీకర్ గడ్డం ప్రసాద్. ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి కూడా క్లీన్ చిట్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పది మంది ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో మొదటి నుంచి దానం నాగేందర్, కడియం శ్రీహరి కేసులు మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అనే టాక్ ఉండేది. ఎందుకంటే దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లడమే కాదు..కాంగ్రెస్ బీఫామ్ మీద లోక్‌సభ ఎంపీగా కంటెస్ట్ చేశారు.ఇక తన కూతురు కడియం కావ్య కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దాఖలు చేసిన నామినేషన్ పత్రంపై కడియం శ్రీహరి సంతకం చేసినట్లు అలిగేషన్స్ ఉన్నాయి. పైగా తన కూతురు గెలుపు కోసం కడియం ప్రచారం చేసినట్లు కూడా బీఆర్ఎస్ వీడియో ప్రూఫ్‌లు సబ్మిట్ చేసింది. ఈ కీలక ఆధారాలు ఉన్నాయని భావించి..ఈ ఇద్దరిపై స్పీకర్ వేటు వేస్తారని బలమైన ఒపీనియన్ కొనసాగింది. కడియంను సేవ్ చేసినా దానం నాగేందర్‌పై మాత్రం వేటు వేయడమో? రాజీనామానో? పక్కా అన్న టాక్ నడిచింది. ఇదేది జరగలేదు. ఎవరూ ఊహించనట్లు..కాంగ్రెస్ పెద్దలు కోరుకున్నట్లుగా స్పీకర్ తీర్పు ఇచ్చారని బీఆర్ఎస్ లీడర్లు మండిపడుతున్నారుపలుసార్లు కోర్టు స్పీకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం..సభాపతి కూడా విచారణకు సమయం కోరడంతో..వేటు వేస్తారని బీఆర్ఎస్ కూడా బలంగా నమ్మింది. ఒకానొక టైమ్‌లో ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్ బై ఎలక్షన్స్‌కు కారు పార్టీ రెడీ అవుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపు ఎపిసోడ్‌లో కథ మళ్లీ మొదటికి వచ్చినట్లు అయింది. నెక్స్ట్ బీఆర్ఎస్ స్టెప్ ఏంటన్నదే కీలకంగా మారింది. మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై వేటు కోసం మళ్లీ సుప్రీంకోర్టు మెట్లెక్కనుందా? లేక కడియం, దానం విషయంలో మాత్రమే సీరియస్‌గా ఉందా? అసలు బీఆర్ఎస్ ఆలోచన ఏంటన్నది ఆసక్తికరంగా మారిందిఅయితే ఇప్పటికే సుప్రీంకోర్టులో తాము వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే..స్పీకర్ క్లీన్ చిట్ ఇస్తూ నిర్ణయం తీసుకోవడంతో..గులాబీ పార్టీ సరికొత్త వ్యూహాలను తెరలేపుతోందన్న చర్చ జరుగుతోంది. మరోసారి అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కేందుకు ప్రిపేర్ అవుతోందట. కచ్చితంగా దానం, కడియం శ్రీహరిపై వేటు పడుతుందని..దానం నాగేందర్ కాంగ్రెస్ బీఫామ్ మీద పోటీ చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు బీఆర్ఎస్ లీడర్లు. గతంలో కోర్టులు అనర్హత వేటు వేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. న్యాయ స్థానాల ద్వారా..స్పీకర్ నిర్ణయం తప్పని ప్రూవ్ చేస్తామన్న ధీమాలో ఉన్నారు. జ్యుడీషియల్ రివ్యూ ద్వారా జంపింగ్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడేలా పోరాడి తీరుతామంటున్నారు గులాబీ నేతలు.అయితే స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు సుప్రీంకోర్టు ప్రెజర్ పెట్టగలిగింది. ఎట్టకేలకు సభాపతి ఓ డెసిషన్ తీసుకున్నారు.

కానీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పని చెప్పే అధికారం కోర్టులకు ఉందా అన్నదే పెద్ద ప్రశ్న. లెజిస్లేటివ్ అడ్మినిస్ట్రేషన్‌లో..స్పీకర్, ఛైర్మన్ నిర్ణయమే ఫైనల్ అన్నట్లుగా ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తెలంగాణ స్పీకర్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుబడుతుందా? బీఆర్ఎస్ సబ్మిట్ చేసిన ప్రూఫ్స్ ఆధారంగా..వేటు వేస్తుందా? అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది.బీఆర్ఎస్ లీడర్లు మాత్రం పలు కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను గుర్తు చేస్తున్నారు. కాస్త సమయం పట్టినా జంపింగ్ ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ డెసిషన్‌ను తప్పుబడుతూ సుప్రీంకోర్టు వేటు వేస్తే మాత్రం దేశంలోనే సెన్సేషనల్ తీర్పు అయ్యే అవకాశం ఉంది. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దేశం మొత్తానికి తెలంగాణ ఎపిసోడ్ ఓ బెంచ్ మార్క్‌గా నిలవనుంది. కానీ సుప్రీంకోర్టు ఎలా రెస్పాండ్ కాబోతుందనేదే ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. మరి అత్యున్నత న్యాయస్థానంలో బీఆర్ఎస్‌కు ఆశించిన తీర్పు వస్తుందా? రాదా? అనేది చూడాలి.

# కొత్త ప్రభుత్వం..స్నేహాగీతం

ఢాకా, మార్చి 12,

బంగ్లాదేశ్‌లో పరిస్థితులు మారుతున్నాయి. భారత వ్యతిరేకత క్రమంగా తగ్గుతోంది. భారత్‌తో సఖ్యతగా ఉంటూ కలిసి పనిచేయకుంటే ఇబ్బందని కొత్త ప్రభుత్వం భావిస్తోంది. మహ్మద్ యూనస్ పాలించిన 18 నెలల పాలన నెమ్మదిగా మారుతోంది. బంగ్లాదేశ్ అంతర్గత అవసరాలు, గల్ఫ్ యుద్ధం వల్ల కలిగిన పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్‌లో మార్పు కనిపనిస్తోంది.డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఇంటలిజెన్స్ మేజర్ జనరల్ కైసర్ రసూల్ చౌదరి హఫీజు ఉర్ రహ్మాన్ ఇటీవల భారత్‌కు వచ్చి రా చీఫ్ పరాగ్ జైన్, లెఫ్టినెంట్ జనరల్ ఆర్ఎస్ రమణ్‌లతో సమావేశమయ్యారు. చర్చల వివరాలు బయటపడలేదు. ఇది రక్షణ, ఇన్‌టెలిజెన్స్ సహకారానికి సూచిక.బంగ్లా ఆర్మీలో జమాతే ఇస్లామ్ ప్రభావాన్ని తొలగించేందుకు యూనస్ అనుకూలులను రిటైర్ చేశారు. పోలీస్ విభాగాన్ని పునరుద్ధరిస్తున్నారు. జమాత్ అల్లర్లలో 3,500 మంది పోలీసుల సజీవ దహనానికి విచారణ జరుగనుంది. దీంతో మహ్మద్ యూనిస్, జమాతే ఇస్లామ్ అనుకూలులు ఆందోళన చెందుతున్నారు.ఐఎస్ఐ ఏజెంట్ల చొరబాటు, హిందువులపై దాడులు తగ్గుతున్నాయి. లా అండ్ ఆర్డర్ క్రమబద్ధీకరణకు చర్యలు. ఉస్మాన్ హాదీ హత్య కారకులు బెంగాల్‌లో పట్టుబడ్డారు. వారిని భారత్ బంగ్లాదేశ్‌కు అప్పగించింది. ఈ హత్య వెనుక మహ్మద్‌యూనస్ ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఎన్నికలు వాయిదా వేయడానికి ఈ హత్య చేయించినట్లు సమాచారం.గల్ఫ్ యుద్ధం చమురు సరఫరాను ఆపేసింది. ఆర్మూజ్ జలసంధి మూసుకుపోయింది. బంగ్లాదేశ్‌లో చమురు నిల్వలు అడుగంటాయి. దీంతో దిక్కుతోచని స్థితి నెలకొంఆది. దీంతో బంగ్లాదేశ్ 1.8 లక్షల టన్నుల డీజిల్ సహాయం భారత్‌ను కోరింది. గల్ఫ్‌లో పనిచేసే బంగ్లాదేశీయుల డబ్బు ఆగిపోయింది.కొత్త ప్రభుత్వం భారత్‌తో సఖ్యతే మంచిదని భావిస్తోంది. పాక్ అనుకూల ఎలిమెంట్స్ ఏర్పడే అవకాశం. యూనస్ తప్పుల సరిదిద్దేందుకు చర్యలు. ఆర్థిక సహాయం, రక్షణ సహకారంతో రిలేషన్స్ మెరుగుపడతాయి.

# రికార్డుల ర్యాపిడో... రోజుకు 10 లక్షల రైడ్లు

హైదరాబాద్, మార్చి 12,

భారతదేశంలో అతిపెద్ద, అందుబాటు ధరల మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌గా ఎదిగిన ర్యాపిడో ఇప్పుడు హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణాలకు కీలక భాగస్వామిగా మారుతోంది. నగరంలో ప్రయాణించే ప్రజలు తమ రోజువారీ ప్రయాణాలను సులభంగా పూర్తి చేసుకునేందుకు రాపిడో మొదటి మైలు, చివరి మైలు ప్రయాణాలను కలిపే ముఖ్యమైన సేవగా నిలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రోజుకు సుమారు 1.5 లక్షలకుపైగా రాపిడో రైడ్లు మెట్రో స్టేషన్లతో అనుసంధానమై జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రయాణికులు తమ ఇంటి నుండి మెట్రో స్టేషన్‌కు చేరుకోవడానికి లేదా మెట్రో స్టేషన్ నుంచి తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి రాపిడో బైక్‌లు, ఆటోలను విస్తృతంగా వినియోగిస్తున్నారని తేలింది. అంతేకాకుండా, రాపిడో యాప్ ద్వారా రోజుకు దాదాపు 30,000 మెట్రో టికెట్లు బుక్ అవుతున్నాయి. ఇది నగరంలో సమగ్ర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని చూపిస్తోంది. రాపిడో కేవలం ఒక యాప్ మాత్రమే కాదు, హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థలో ఒక కీలక భాగమైపోయింది.రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, నగర రవాణా వ్యవస్థ సజావుగా పనిచేయాలంటే ప్రయాణం సులభంగా, నిరంతరంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో ప్రయాణికులు మెట్రో ప్రయాణాన్ని రాపిడో బైక్‌లు, ఆటోలతో కలిపి వేగంగా, సమయపాలనతో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా బహుళ రవాణా విధానాలను సులభంగా వినియోగించుకునేలా చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో మొత్తం కలిపి రోజుకు 10 లక్షలకు పైగా రాపిడో రైడ్లు నమోదవుతున్నాయట. దీంతో నగర పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్‌కు మద్దతు ఇస్తున్న ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో రాపిడో ఒకటిగా నిలుస్తోంది. ప్రయాణికులకు సౌకర్యం, సమయ ఆదా ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ఇకపై ప్రయాణాన్ని ప్లాన్ చేయడానికి వేర్వేరు యాప్‌లను ఉపయోగించాల్సిన అవసరం లేకుండా, ఒకే యాప్‌లో టికెట్ బుకింగ్‌తో పాటు రైడ్ సదుపాయం అందుబాటులో ఉండటం మెట్రో ప్రయాణాన్ని మరింత అలవాటుగా మారుస్తోంది.దీనికి అనుగుణంగా రోజువారీ వినియోగ ధోరణులు కూడా మారుతున్నాయి. హైదరాబాద్‌లో జరిగే మొత్తం రాపిడో రైడ్లలో దాదాపు సగం రైడ్లు కార్యాలయాలు, కళాశాలల పీక్ అవర్స్‌లోనే జరుగుతున్నాయి. ఇది రాపిడో సేవలు సాధారణ రవాణా కంటే రోజువారీ ప్రయాణానికి అవసరమైన మౌలిక వసతులుగా మారుతున్నాయని సూచిస్తోంది. భవిష్యత్తులో హైదరాబాద్ మెట్రో విస్తరిస్తున్న నేపథ్యంలో రాపిడో నగరంలోని ఇళ్లు, వీధులు, మెట్రో స్టేషన్లను కలిపే కీలక కనెక్టివిటీ లేయర్‌గా మరింత ప్రాధాన్యం పొందే అవకాశముంది.

=================

# అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖలో భారీ అవినీతి 15 మంది సిబ్బంది సస్పెన్షన్

క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో ఒక అవినీతి తిమింగలం చేసిన పని జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అన్నమయ్య జిల్లా కేంద్ర పోలీస్ కార్యాలయం లో జరిగిన భారీ ఆర్థిక అవకతవకలపై విచారణ పూర్తి చేసిన ఎస్పీ ధీరజ్ ప్రధాన నిందితుడితో సహా మొత్తం 16 మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ బుధవారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.

రూ. 37 లక్షల నిధుల మళ్లింపు

అన్నమయ్య జిల్లా ఏర్పడిన 2022 సంవత్సరం నుంచి రాయచోటి లోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జయ కుమార్ రెడ్డి ఈ అక్రమాలకు ప్రధాన సూత్రధారి. సాటి సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అతను, వారి జీతాల పైనే కన్నేశాడు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను ఆసరాగా చేసుకుని, ఏకంగా రూ. 37 లక్షల ప్రభుత్వ ధనాన్ని పక్కదారి పట్టించాడు.

అవినీతి గుట్టు విప్పిన 'హోంగార్డు' జీతం

తనకు అనుకూలంగా ఉండే కొంతమంది సిబ్బందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకున్న జయ కుమార్ రెడ్డి, కమిషన్ల కోసం ఇతరుల జీతాలను వీరికి మళ్లించేవాడు. అయితే, ఈ పాపం పండే రోజు రానే వచ్చింది. గతంలో మృతి చెందిన ఓ హోంగార్డు పేరుతో నిరంతరాయంగా జీతం జమ చేస్తూ వస్తుండటంతో ఉన్నతాధికారులకు అనుమానం వచ్చింది. అంతర్గత తనిఖీల్లో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ సీరియస్ అయ్యారు. అదనపు ఎస్పీ వెంకటాద్రిని విచారణాధికారిగా నియమించి పూర్తి స్థాయి విచారణ జరిపించారు. ఆధారాలు దొరకడంతో రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ (ఈఎఫ్ఐ) నమోదు చేసి, కింది వారిని సస్పెండ్ చేశారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలేది లేదని ఎస్పీ ఈ చర్యల ద్వారా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసు నమోదైంది.

# రాష్ట్రంలో ఆగమయిన వ్యవసాయం :జగదీష్ రెడ్డి

నల్గొండ మార్చి 12 (

దేవరకొండ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సమక్షంలో,కాంగ్రెస్ మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య తో పాటు 400 కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు.

జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది.. కేవలం పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తోంది. అది కుడా కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా పని చేస్తున్నది. జిల్లాలో ఇద్దరు మంత్రుల ఉన్న శుద్ధ దండగ.

సాగర్ కింద, ఎస్ఎల్బీసీ కింద నీళ్లు ఇవ్వలేని చావ లేని ,సత్తా లేని మంత్రులు వీల్లు.. డిండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కూడా నల్గొండ కి నీళ్లు రాకుండా పెద్ద కుట్ర జరుగుతోంది.. అయినా ఈ ఇద్దరు మంత్రులు చేతకాని వారిలాగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు..వీల్ల భరతం పడతామ్.. విళ్ల చేతకాని తనాన్ని నిలదీస్తాం. జిల్లాలో మంత్రులు హెలికాప్టర్లలో తిరగడం తప్ప అభివృద్ధి చేసింది ఎం లేదని అన్నారు.

రైతు బంధును మూడు సార్లు ఎగ్గొట్టిన మోసగాడు ఈ సీఎం రేవంత్. నీళ్లు ఇవ్వకుండా, యూరియా లేక కరంట్ ఇవ్వకుండా పంటలను ఎండబెడుతున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.

. రాహుల్ గాంధీకి, కేరళ ఎన్నికలకు మాత్రం వందల కోట్లు తెలంగాణ సొమ్మును తరలిస్తున్నారు..కాంగ్రెస్ అధిష్టానం కి తెలంగాణా ఏటీఎంలా మారింది.

.కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు రైతులకు ఓ స్వర్ణయుగం..ఏ విషయం లో కూడా అన్నదాతలు ఇబ్బందులు పడలేదు.. కాంగ్రెస్ వచ్చింది వ్యవసాయం అస్తవ్యస్తంగా మారింది..ఆగం అయిందని అన్నారు.

# కోర్టులపైనే గులాబీ ఆశలు

హైదరాబాద్, మార్చి 12

ఎట్టకేలకు..ఊహించని ట్విస్ట్ ఇచ్చారు స్పీకర్ గడ్డం ప్రసాద్. ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి కూడా క్లీన్ చిట్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. పది మంది ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో మొదటి నుంచి దానం నాగేందర్, కడియం శ్రీహరి కేసులు మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అనే టాక్ ఉండేది. ఎందుకంటే దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లడమే కాదు..కాంగ్రెస్ బీఫామ్ మీద లోక్‌సభ ఎంపీగా కంటెస్ట్ చేశారు.ఇక తన కూతురు కడియం కావ్య కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దాఖలు చేసిన నామినేషన్ పత్రంపై కడియం శ్రీహరి సంతకం చేసినట్లు అలిగేషన్స్ ఉన్నాయి. పైగా తన కూతురు గెలుపు కోసం కడియం ప్రచారం చేసినట్లు కూడా బీఆర్ఎస్ వీడియో ప్రూఫ్‌లు సబ్మిట్ చేసింది. ఈ కీలక ఆధారాలు ఉన్నాయని భావించి..ఈ ఇద్దరిపై స్పీకర్ వేటు వేస్తారని బలమైన ఒపీనియన్ కొనసాగింది. కడియంను సేవ్ చేసినా దానం నాగేందర్‌పై మాత్రం వేటు వేయడమో? రాజీనామానో? పక్కా అన్న టాక్ నడిచింది. ఇదేది జరగలేదు. ఎవరూ ఊహించనట్లు..కాంగ్రెస్ పెద్దలు కోరుకున్నట్లుగా స్పీకర్ తీర్పు ఇచ్చారని బీఆర్ఎస్ లీడర్లు మండిపడుతున్నారుపలుసార్లు కోర్టు స్పీకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేయడం..సభాపతి కూడా విచారణకు సమయం కోరడంతో..వేటు వేస్తారని బీఆర్ఎస్ కూడా బలంగా నమ్మింది. ఒకానొక టైమ్‌లో ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్ బై ఎలక్షన్స్‌కు కారు పార్టీ రెడీ అవుతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపు ఎపిసోడ్‌లో కథ మళ్లీ మొదటికి వచ్చినట్లు అయింది. నెక్స్ట్ బీఆర్ఎస్ స్టెప్ ఏంటన్నదే కీలకంగా మారింది. మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై వేటు కోసం మళ్లీ సుప్రీంకోర్టు మెట్లెక్కనుందా? లేక కడియం, దానం విషయంలో మాత్రమే సీరియస్‌గా ఉందా? అసలు బీఆర్ఎస్ ఆలోచన ఏంటన్నది ఆసక్తికరంగా మారిందిఅయితే ఇప్పటికే సుప్రీంకోర్టులో తాము వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే..స్పీకర్ క్లీన్ చిట్ ఇస్తూ నిర్ణయం తీసుకోవడంతో..గులాబీ పార్టీ సరికొత్త వ్యూహాలను తెరలేపుతోందన్న చర్చ జరుగుతోంది. మరోసారి అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కేందుకు ప్రిపేర్ అవుతోందట. కచ్చితంగా దానం, కడియం శ్రీహరిపై వేటు పడుతుందని..దానం నాగేందర్ కాంగ్రెస్ బీఫామ్ మీద పోటీ చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు బీఆర్ఎస్ లీడర్లు. గతంలో కోర్టులు అనర్హత వేటు వేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేస్తున్నారు. న్యాయ స్థానాల ద్వారా..స్పీకర్ నిర్ణయం తప్పని ప్రూవ్ చేస్తామన్న ధీమాలో ఉన్నారు. జ్యుడీషియల్ రివ్యూ ద్వారా జంపింగ్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడేలా పోరాడి తీరుతామంటున్నారు గులాబీ నేతలు.అయితే స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు సుప్రీంకోర్టు ప్రెజర్ పెట్టగలిగింది. ఎట్టకేలకు సభాపతి ఓ డెసిషన్ తీసుకున్నారు. కానీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పని చెప్పే అధికారం కోర్టులకు ఉందా అన్నదే పెద్ద ప్రశ్న. లెజిస్లేటివ్ అడ్మినిస్ట్రేషన్‌లో..స్పీకర్, ఛైర్మన్ నిర్ణయమే ఫైనల్ అన్నట్లుగా ఉంటుంది. అలాంటిది ఇప్పుడు తెలంగాణ స్పీకర్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుబడుతుందా? బీఆర్ఎస్ సబ్‌మిట్ చేసిన ప్రూఫ్స్ ఆధారంగా..వేటు వేస్తుందా? అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది.బీఆర్ఎస్ లీడర్లు మాత్రం పలు కేసుల్లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను గుర్తు చేస్తున్నారు. కాస్త సమయం పట్టినా జంపింగ్ ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్పీకర్ డెసిషన్‌ను తప్పుబడుతూ సుప్రీంకోర్టు వేటు వేస్తే మాత్రం దేశంలోనే సెన్సేషనల్ తీర్పు అయ్యే అవకాశం ఉంది. ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో దేశం మొత్తానికి తెలంగాణ ఎపిసోడ్ ఓ బెంచ్ మార్క్‌గా నిలవనుంది. కానీ సుప్రీంకోర్టు ఎలా రెస్పాండ్ కాబోతుందనేదే ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. మరి అత్యున్నత న్యాయస్థానంలో బీఆర్ఎస్‌కు ఆశించిన తీర్పు వస్తుందా? రాదా? అనేది చూడాలి.

# ఇంటర్నెట్ పై ట్యాక్స్...

హైదరాబాద్, మార్చి 12,

స్మార్ట్‌ఫోన్ యూజర్లు, ఇంటర్నెట్ ప్రియులకు కేంద్ర ప్రభుత్వం పెద్ద షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇంటర్నెట్ డేటా వాడకంపై కొత్తగా ట్యాక్స్ వేసే ఆలోచనలో కేంద్ర సర్కార్ ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. జనవరి నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన టెలికాం రివ్యూ మీటింగ్‌లో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ప్రజల్లో స్క్రీన్ అడిక్షన్‌ను తగ్గించాడానికి ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.ఒక అంచనా ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో 229 బిలియన్ జీబీల డేటాను జనాలు వాడేశారు. ఈ లెక్కన ప్రతి జీబీ వాడకంపై ఒక్క రూపాయి చొప్పున ట్యాక్స్ వేసినా.. ఏటా ప్రభుత్వ ఖజానాకు దాదాపు 22 వేల 900 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ప్రస్తుతం టెలికాం సేవలపై 18 శాతం ఉూ కడుతున్నాం. ఈ కొత్త ట్యాక్స్ వస్తే అది సామాన్యుల జేబులకు అదనపు భారం కానుంది. ఒక నిర్దిష్ట డేటా లిమిట్ దాటిన తర్వాతే ఈ ట్యాక్స్ పడుతుందనే ప్రచారం జరుగుతున్నా..అలాంటి స్లాబ్ సిస్టమ్‌పై ఇంకా ఎలాంటి క్లారిటీ లేదు. అసలు ఈ ట్యాక్స్ అమలు ఎంతవరకు సాధ్యం అన్నదానిపై సాధ్యాసాధ్యాలను స్టడీ చేయాలని టెలికాం డిపార్ట్‌మెంట్‌ను కేంద్రం ఆదేశించింది. ఈ ట్యాక్స్ వసూలు విధానంపై సెప్టెంబర్ 2026 నాటికి టెలికాం శాఖ..ప్రభుత్వానికి పూర్తి స్థాయి రిపోర్ట్ ఇవ్వనుంది.

# రుణమాఫీతోనే తెలంగాణలోనే అప్పుల తక్కువ

హైదరాబాద్, మార్చి 12, (

ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే తెలంగాణ రైతులకు తక్కువగా అప్పులు ఉన్నాయని కేంద్ర ఆర్థికశాఖ వెల్లడించింది. 2025 డిసెంబరు నాటికి తెలంగాణ రైతుల అప్పు రూ.1.75 లక్షల కోట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రూ.2 లక్షల రుణమాఫీ వల్లే ఈ లబ్ధి చేకూరిందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. మరోవైపు, బహిరంగ మార్కెట్ రుణాల సేకరణలో తెలంగాణ రూ.69,300 కోట్లతో దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది.ఏపీ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే.. తెలంగాణలో రైతులకు రుణభారం తక్కువగా ఉందట. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి పార్లమెంట్‌లో వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో రైతులకు ఉన్న అప్పుల మొత్తంపై తమిళనాడు ఎంపీ ఎ.రాజా లోక్‌సభలో ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్నకు ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మంగళవారం (మార్చి 10) లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 2025 డిసెంబరు 31 నాటికి తమిళనాడు అన్నదాతలపై రూ.5,06,290.45 కోట్లు, ఏపీ రైతులపై రూ.3,75,254.59 కోట్లు, కర్ణాటక రైతులపై రూ.2,10,244.47కోట్ల అప్పుల భారం ఉందని వెల్లడించారు. ఇదే సమయంలో తెలంగాణ అన్నదాతలపై మాత్రం రూ.1,75,960.56 కోట్ల అప్పు మాత్రమే ఉందని స్పష్టం చేశారు.ఇక బహిరంగ మార్కెట్ నుంచి రుణాల సేకరణలో తెలంగాణ ప్రభుత్వం మూడో స్థానంలో నిలిచిందని కేంద్రం స్పష్టం చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.69,300 కోట్ల అప్పు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. రాష్ట్రాల రుణాలపై మంగళవారం రాజ్యసభలో వైసీపీ సభ్యుడు గొల్ల బాబురావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. మహారాష్ట్ర రూ.99 వేల కోట్లు, తమిళనాడు రూ.95 వేల కోట్లు తర్వాత మార్కెట్ నుంచి అత్యధిక మొత్తం రుణాలు సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో రాజస్థాన్ రూ.60 వేల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ.56 వేల కోట్లు రుణాలు సేకరించినట్లు తెలిపారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024లో పలు విడతల్లో రుణామాఫీ చేసింది. దాదాపు 25 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరేలా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశారు. అందుకు రూ.21 వేల కోట్లకుపైగా నిధులు విడుదల చేశారు. ఈ కారణంతోనే దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రైతులకు తక్కువ అప్పులున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని అంటున్నారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెబుతున్నారు.

# జీవన్ రెడ్డి దారెటు...

కరీంనగర్, మార్చి 12,

అసంతృప్తి, నిరసన తెలపడం అయిపోయింది. ఫ్రస్ట్రేషన్ పీక్ లెవల్ దాటి.. నెక్స్ట్ లెవల్‌కు కూడా వెళ్లింది. ఇక క్లైమాక్స్‌కు వచ్చేసింది జగిత్యాల పొలిటికల్ ఎపిసోడ్. అంతా క్లియర్ కట్..ఔట్ రైట్ డెసిషన్ మాత్రమే మిగిలింది అంటున్నారట మాజీమంత్రి జీవన్‌రెడ్డి. మంత్రుల ముందే



నిరసన..గాంధీభవన్‌లో జరిగిన సమీక్షలోనూ ప్రొటెస్ట్ చేసి చేయాల్సిన రచ్చ అంతా చేసేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాకను ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్న జీవన్‌రెడ్డి..మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తును పక్కనబెట్టి మరీ వేరే ఏవేవో గుర్తులకు ఓటేయాలంటూ ప్రచారం చేశారు కూడా.ప్రజా పాలనలో మనం ఎలాగూ భాగస్వాములం కాదు. ఇక ప్రజల పక్షానే ఉందాం అంటున్నారట జగిత్యాల మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ లీడర్ జీవన్‌రెడ్డి. ఇక ఇదే లైన్‌లో ముందుకెళ్దామంటూ తన అనుచరులకు డైరెక్షన్స్ ఇచ్చేస్తున్నారట. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్..కాంగ్రెస్‌లో చేరడం..అప్పటి నుంచి అన్నింటా ఆయన మాటే చెల్లుబాటు అవుతుండటంపై ఎప్పటినుంచో తీవ్ర అసంతృప్తిగా ఉన్న జీవన్‌రెడ్డి..ఇక తాడోపేడో అనేందుకు సిద్ధమౌతున్నారనే టాక్ నడుస్తోందిఏడాదిన్నరగా ఆయన నిరసనలు, అసంతృప్తి రాగం కంటిన్యూ అవుతూనే ఉంది. జంపింగ్‌లను ప్రోత్సహించడంపై రాష్ట్ర నాయకత్వం తీరును నిరసిస్తూ ఇప్పటికే ఓసారి ఏఐసీసీకి లేఖ రాశారు. ఆ తర్వాత సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాసి చర్చకు దారితీశారు. ఇప్పుడు మరోసారి మేడిగడ్డ బ్యారేజీపై సీఎంకు ఓపెన్ లెటర్ రాశారు జీవన్‌రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులు చేపట్టి తుమ్మడి హట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని..ఇందుకోసం 10 కోట్లు కేటాయించాలని రేవంత్‌రెడ్డిని కోరారు.ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తే తెలంగాణలోని సగం ప్రాంతానికి సాగు, తాగునీరు అందుతుందని..మూసీకి కూడా నీళ్లు అందించే అవకాశం ఉంటుందన్నారు. మేడిగడ్డ బ్యారేజీని కూడా బాగు చేయాలని ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తూ సీఎంకు లెటర్ రాసి చర్చకు దారితీశారాయన. కాళేశ్వరం అవినీతిపై తప్పితే..రిపేర్లపై పెద్దగా ఏ కాంగ్రెస్ నేత మాట్లాడటం లేదు. ఈ సమయంలో జీవన్‌రెడ్డి రాసిన లేఖ కలకలం రేపుతోంది.ప్రస్తుత పరిస్థితుల్లో తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగటంపై ఆలోచించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఓపెన్‌గానే ప్రకటించేశారు జీవన్‌రెడ్డి. అందరి ఆలోచనలు తీసుకోకుండా తాను ఇప్పుడే ఏ నిర్ణయం తీసుకోనని..అయితే అందరి ఆలోచనలకు అనుగుణంగానే తన నిర్ణయం ఉంటుందంటూ నర్మగర్భంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పాలని జీవన్‌రెడ్డి ఇప్పటికే డిసైడ్ అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో తన మనుషులకు టికెట్లు దక్కకపోవడం..ఎమ్మెల్యే వర్గానికి ఎక్కువ టికెట్లు ఇవ్వడం..సొంతంగా తన అభ్యర్థులను పోటీకి పెట్టి గెలిపించుకోవడం ఇవన్నీ జరిగిపోయాయి. చివరకు ఛైర్మన్ నియామకంలోనూ తన మాటకన్నా ఎమ్మెల్యే సంజయ్‌కే పార్టీ జైకొట్టిందంటూ అప్పుడే అసహనం వ్యక్తం చేశారు జీవన్ రెడ్డి.ఈ క్రమంలో తన అసంతృప్తిని గమనించి.. సీనియారిటీని గుర్తించి అధిష్టానం పెద్దలైనా తనను పిలిచి మాట్లాడుతారని భావించారట. కానీ ఆయన ఊహించినట్లుగా ఏం జరగట్లేదట. పైగా రాష్ట్ర నేతలు ఎవరైనా టచ్‌లోకి వచ్చి సర్ది చెప్తారేమోనని కూడా వెయిట్ చేస్తే అది కూడా జరుగకపోవడం జీవన్‌రెడ్డి వర్గాన్ని నైరాశ్యంలోకి నెట్టిందనే టాక్ నడుస్తోంది. గాంధీభవన్ వేదికగా రచ్చ చేయడం..మంత్రుల పర్యటనల్లో తన అసంతృప్తిని వినిపించడంతో..రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు ఆయన తీరుపై కాస్త సీరియస్‌గా ఉన్నారట. పైగా జీవన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కూడా భావించారట.కానీ సీనియర్ నేత..ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయని..పైగా జీవన్‌రెడ్డికి సానుభూతి పెరిగే అవకాశం ఉంటుందని ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండిపోతున్నారట. అయితే అటు పార్టీ పెద్దలు పిలిచి మాట్లాడకపోవడం ఒక ఎత్తు అయితే..తన నిరసనలకు కూడా ఎలాంటి రెస్పాన్స్ లేకపోవడంతో జీవన్‌రెడ్డికి మరింత ఆగ్రహం తెప్పిస్తుందట. ఈ క్రమంలోనే ఆయన కాంగ్రెస్ పార్టీని వీడాలని డిసైడ్ అయినట్లు ఇన్ సైడ్ టాక్.జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడితే..ఆయన రాజకీయ అడుగులు ఎటువైపు అనేది చర్చనీయాంశంగా మారనుంది. మరో వారం పది రోజుల్లోనే జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బైబై చెప్పేస్తారని అంటున్నారు. ఈలోపే తన అసంతృప్తి పూర్తి స్థాయిలో వెళ్లగక్కి..రాష్ట్ర నేతలను తీరు ఎండిగట్టి కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్తున్నట్లు ప్రకటించాలని ఆయన నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. ఆ తర్వాత ఏ పార్టీలోకి వెళ్లకుండా పబ్లిక్ వాయిస్‌గా..ప్రజల తరఫున గళం వినిపించాలనేది జీవన్‌రెడ్డి ఆలోచనగా చెబుతున్నారు.వచ్చే ఎన్నికల దాకా ఏ పార్టీలో చేరకుండా..జనం పక్షాన ఉండాలని ఆయన భావిస్తున్నారట. రాబోయే ఎన్నికల నాటికి అప్పటి పరిస్థితులు, పొలిటికల్ ఈక్వేషన్స్‌ను బట్టి తన కోడలు లేక కుమారుడిని..పాలిటిక్స్‌లోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారట. సిచ్యువేషన్‌ను బట్టి తాను ఏ పార్టీలో చేరకుండా..తన కుటుంబ సభ్యులను మాత్రం బీఆర్ఎస్ లేకపోతే బీజేపీ నుంచి పోటీ చేయించే ప్లాన్ చేస్తున్నారని గుసగుసలు విన్పిస్తున్నాయి. అప్పటివరకు నిత్యం ప్రజల్లో ఉండాలనేది జీవన్‌రెడ్డి ఆలోచనగా చెబుతున్నారు. ఉగాది నాటికే దీనిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం మాత్రం కన్పిస్తోంది. జీవన్‌రెడ్డి అడుగులు ఎటువైపు పడుతాయో చూడాలి?

# కొత్త డీజీపీ ఎవరు...

హైదరాబాద్, మార్చి 12,

తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేడు ఢిల్లీలో యూపీఎస్సీ కమిటీ సమావేశమై.. రాష్ట్రం పంపిన ఐదుగురు ఐపీఎస్‌ల నుంచి ముగ్గురి పేర్లను ఖరారు చేయనుంది. సీనియారిటీలో సీవీ ఆనంద్ ముందుండగా.. మహిళా అధికారికి అవకాశం ఇవ్వాలనుకుంటే శిఖాగోయల్, సౌమ్యా మిశ్రాల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. యూపీఎస్సీ పంపే ముగ్గురి జాబితా నుంచి ప్రభుత్వం ఒకరిని ఎంపిక చేస్తుంది.తెలంగాణకు ఇప్పటి వరకు పూర్తికాలపు డీజీపీ లేరు. ప్రస్తుతం శివధర్ రెడ్డి ఇంఛార్జ్ డీజీపీగానే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పూర్తికాలపు డీజీపీ ఎంపిక ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. యూపీఎస్సీ నేతృత్వంలోని కమిటీ ముగ్గురు అర్హత కలిగిన సీనియర్ ఐపీఎస్‌ల జాబితాను ఖరారు చేసేందుకు నేడు సమావేశం కానుంది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ భేటీకి కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర సాయుధ పోలీస్ బలగాల హెడ్, రాష్ట్రం నుంచి సీఎస్ రామకృష్ణారావు సభ్యుల హోదాలో అటెండ్ కానున్నారు. తెలంగాణకు పూర్తికాలపు డీజీపీ లేకపోటవంతో డీజీపీ ఎంపికకు తుది జాబితాను యూపీఎస్సీకి పంపించాలని సుప్రీంకోర్టు గత నెల 5న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ క్రమంలోనే గత నెల 23న రేవంత్ సర్కార్ అర్హుల జాబితాను పంపించింది. ఈ జాబితా ఐదుగురి పేర్లతో ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డితో పాటు, 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ , 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్‌ఆప్టే, శిఖాగోయెల్, సౌమ్యమిశ్రా తెలంగాణ క్యాడర్‌లో డీజీపీ హోదా కలిగిన ఐపీఎస్‌లుగా ఉన్నారు. వీరి పేర్లను యూపీఎస్సీకి పంపించినట్లు సమాచారం. నేటి యూపీఎస్సీ కమిటీ భేటీలో వీరిలో ముగ్గురి పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలిసిందే. సీనియారిటీ, మెరిట్ ఆధారంగా ఎంపికయ్యే వారి జాబితాను యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనుండగా.. వారిలో నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒకరిని డీజీపీగా ఎంపిక చేయనుంది.ప్రస్తుతం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీవీ ఆనంద్ అందరికంటే సీనియర్. ఆ తర్వాత 1994 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత ఇన్‌చార్జి డీజీపీ శివధర్ రెడ్డి, టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేస్తున్న శిఖా గోయల్, జైళ్లశాఖ డీజీగా పనిచేస్తున్న సౌమ్యా మిశ్రా, కేంద్ర సర్వీస్‌లో ఇంటెలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఉన్నారు.

# 373 గ్రామాల్లో రీ-సర్వే

ఖమ్మం, మార్చి 12,

తెలంగాణలో నక్షా మ్యాప్ లేని 373 గ్రామాలు గుర్తించామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు త్వరలోనే ఆయా గ్రామాల్లో రీ-సర్వే చేపట్టబోతున్నామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురానున్నట్లు చెప్పారు. అందుకు ప్రత్యేక పోర్టల్‌ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధి-శిక్షణ, పంచాయతీరాజ్, పర్యాటక, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలు పంపిన బడ్జెట్ ప్రతిపాదనలపై మంగళవారం (మార్చి 10) సెక్రటేరియట్‌లో ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టితో భేటీ అయిన పొంగులేటి భూముల రీ-సర్వే కోసం అత్యాధునిక రోవర్ల కొనుగోలుకు 2026-27 బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. భూముల సర్వేకు ప్రస్తుతం మండలానికొకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని చెప్పారు. మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు.ఇక తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీలకు రానున్న మూడేళ్లలో శాశ్వత భవనాలు నిర్మించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క వెల్లడించారు. పంచాయతీరాజ్‌శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తే.. నిధులు కేటాయిస్తామన్నారు. స్థలాలు అందుబాటులో ఉన్నచోట ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలను కలిపి నిర్మించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని దాంతో పాటుగా నాణ్యమైన బోధనా పద్ధతులతో చిన్నారులకు విద్యను అందించాలన్నారు. పట్టణాల్లో రహదారులపైన కొంతమంది చంటి బిడ్డలను పెట్టుకొని యాచక వృత్తి కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గుర్తు చేశారు. అటువంటి చిన్నారులను శిశు విహార్‌కు పంపి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. శిశు విహార్‌లో ఆధునిక కిచెన్లు నిర్మించాలన్నారు.దీంతో పాటుగా.. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులను నిర్వహించాలని ఉపాధి శిక్షణ శాఖను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. కోర్సుల విషయంలో గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించాలన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా రాష్ట్రానికి రానున్న పరిశ్రమలనూ దృష్టిలో పెట్టుకుని కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలన్నారు. ఈ సెంటర్లను స్కిల్స్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

## సూర్యాపేట లో ఫార్మా కంపెనీలో ప్రమాదం

సూర్యాపేట మార్చి 12,

సూర్యాపేట లో ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగింది. కోహన్స్ కంపెనీ లో ఎఎన్ఎఫ్టీ యూనిట్ లో డ్రైయర్ పేలి గ్యాస్ లీకయింది. ఘటనలో ఐదుగురు కార్మికులు అస్వస్థత కు గురయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించారు. కోహన్స్ కంపెనీ ముందు స్థానికులు ఆందోళన కు దిగారు. కంపెనీని తరలించాలని డిమాండ్ చేసారు.

# జూన్ నాటికి గ్రీన్ ఫీల్డ్ హైవే రెడీ

నల్గొండ, మార్చి 12,

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను అనుసంధానిస్తూ ఖమ్మం-దేవరపల్లి మధ్య నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే జూన్ నాటికి అందుబాటులోకి రానుంది. 162 కిలోమీటర్ల పొడవైన ఈ హైటెక్ రహదారి పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఆధునిక సాంకేతికతతో రూపొందుతున్న ఈ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా హైదరాబాద్ - విశాఖ మధ్య ప్రయాణ సమయం, దూరం గణనీయంగా తగ్గి రవాణా, వాణిజ్య రంగాలు బలోపేతం కానున్నాయి.తెలంగాణ-ఏపీ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ రెండు తెలుగు రాష్ట్రాల రవాణా ముఖచిత్రాన్ని మార్చబోతోంది. సుమారు 4,451.87 కోట్ల అంచనా వ్యయంతో, 162.4 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ హైటెక్ రహదారి పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి. తెలంగాణలో మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా రికార్డు సృష్టించనున్న ఈ రహదారి.. ఈ ఏడాది జూన్ నాటికి వాహనదారులకు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది.కేంద్ర ప్రభుత్వం భారత్ మాల పరియోజన పథకంలో భాగంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది. 2017లో ప్రతిపాదనలు సిద్ధం కాగా.. 2018లో కేంద్ర ప్రభుత్వం దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రహదారి అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులకు దూరం, ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. ప్రస్తుతం సూర్యాపేట, విజయవాడ మీదుగా విశాఖకు వెళ్లాలంటే 676 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, ఈ కొత్త కారిడార్ ద్వారా 80 కి.మీ ఆదా కావటమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా వేగంగా గమ్యాన్ని చేరుకోవచ్చు.ప్రస్తుతానికి గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ యాక్సెస్ కంట్రోల్ కలిగిన నాలుగు లైన్ల రహదారి. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దీనిని ఆరు లైన్లుగా విస్తరించుకునేలా డిజైన్ చేశారు. ఈ రహదారికి బారికేడింగ్ ఉండటం వల్ల ఇతర వాహనాలు మధ్యలో వచ్చే అవకాశం ఉండదు. ప్రతి 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, ప్రతి 5 కిలోమీటర్లకు అత్యవసర మీడియన్ ఓపెనింగ్స్ ఏర్పాటు చేశారు. వాహనదారులు సాయం కోసం 1033 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు. మొత్తం మార్గంలో 10 ప్రధాన వంతెనలు, 295 కల్వర్టులు, 98 అండర్ పాసులు నిర్మిస్తున్నారు. ఏఐ సాంకేతికతతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతినిత్యం నిఘా ఉంచుతారు. ఈ గ్రీన్ ఫీల్డ్ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చెందనుంది. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద ఈ హైవేకు ఎగ్జిట్ ఇచ్చారు. దీనివల్ల స్థానిక రైతులకు, వ్యాపారులకు తమ ఉత్పత్తులను వేగంగా మార్కెట్లకు తరలించే ఛాన్సుంది. హైవే పొడవునా గిడ్డంగులు, లాజిస్టిక్ హబ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావడానికి అవకాశం ఉంది. ఇప్పటికే 116 కిలోమీటర్ల మేర పనులు పూర్తి కాగా.. మిగిలిన 10-20 శాతం ఫినిషింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.సోలార్ వెలుగులతో, హైటెక్ హంగులతో సిద్ధమవుతున్న ఈ కారిడార్ ఆంధ్ర-తెలంగాణ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా.. సామాన్య వాహనదారులకు, ప్రయాణికులకు సుఖవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు రెడీ అవుతోంది.

# యువనేతలకు పోటీ చేసేదెక్కడ

నెల్లూరు, మార్చి 12

వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు..క్యాడర్..డైలమాలో ఉంటే..కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట.వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నామ్. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారటవిజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ..బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే..ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేకపోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు..కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి..మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట.ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు. దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు. కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అడాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట.ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుంటూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని..లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు

# శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతోంది

హైదరాబాద్ మార్చి 12,

ఆ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లో ఇబ్బడిముబ్బడిగా కారెక్కేస్తున్నారు. అధికార కాంగ్రెస్ నుంచి మొదలు బీజేపీ వరకు అన్ని పార్టీల నుంచి గులాబీ కండువా కప్పుకుంటున్నారు. దీంతో ఆ సెగ్మెంట్‌లో కారు ఓవర్ లోడ్ అయ్యిందన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరిపోవడంతో ఇప్పుడు వచ్చిన వాళ్లంతా టికెట్‌పై ఆశలు పెట్టుకుంటున్నారట.జంపింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్ హైకమాండ్. లీడర్లతో పాటు క్యాడర్‌ను బలోపేతం చేసుకునే పనిలో పడింది. ఈ క్రమంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులను, కార్యకర్తలను భారీగా పార్టీలో చేర్చుకుంటోంది గులాబీ పార్టీ. గ్రేటర్ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గంపై అయితే కారు పార్టీ ఇంకింత కాన్సంట్రేషన్ పెడుతోంది. కారు పార్టీ గుర్తుపై గెలిచిన అరికెపూడి గాంధీ అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అక్కడ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేకంగా దృష్టి సారించింది.శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ ఇంచార్జ్ బాధ్యతలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అప్పగించింది అధిష్టానం. మాధవరం తన నియోజకవర్గం కూకట్‌పల్లి అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే..ఇంచార్జ్‌గా ఉన్న శేరిలింగంపల్లిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే ఇతర పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలను భారీగా బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకొస్తూ..వరుసగా జాయినింగ్‌లు చేపిస్తున్నారు. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో లేనన్ని చేరికలు బీఆర్ఎస్‌లో జరుగుతున్నాయన్న చర్చ ఉంది. ఇంతవరకు బాగానే ఉన్నా..ఇప్పటికే పార్టీలో ఉన్న వాళ్లు, కొత్తగా పార్టీలో చేరుతున్న వాళ్లు పెరిగిపోవడంతో కొంత గందరగోళ పరిస్థితి నెలకొందన్న టాక్ వినిపిస్తోంది. ఉద్యమకాలం నుంచి బీఆర్ఎస్‌లో ఉన్న నేతలు, క్యాడర్‌కు కొత్తగా పార్టీలోకి వచ్చిన వాళ్లతో సమన్వయం కొరవడిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.శేరిలింగంపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించే వాళ్లు అంతకంతకు పెరిగిపోతున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు పార్టీలో చేరిన నేతలంతా టికెట్ ఆశల్లో భాగంగానే గులాబీ కండువా కప్పుకున్నట్లు ఇన్ సైడ్ టాక్ నడుస్తోంది. అయితే ఎన్నిక ఏదైనా శేరిలింగంపల్లిలో గెలుపు బీఆర్ఎస్‌దే అనే ఊపు ఉండేది. మళ్లీ అలాంటి జోష్ రావాలంటే నియోజకవర్గానికి పూర్తిస్థాయి ఇంచార్జ్‌ను నియమించాలన్న డిమాండ్స్ పార్టీలో వ్యక్తమవుతున్నాయట. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవలే బీజేపీని వీడి కారెక్కిన మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి నివాసానికి వెళ్లడంతో బీఆర్ఎస్ పార్టీలో శేరిలింగంపల్లి నియోజకవర్గంపై జోరుగా చర్చ మొదలైంది.నిన్నగాక మొన్న పార్టీలోకి వచ్చిన ఆమెకు పార్టీ అంత ప్రాధాన్యం ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏమై ఉంటుందని ఆరా తీస్తున్నారట నేతలు. పార్టీలో ముందు నుంచి ఉన్న వారి సంగతేంటన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది. మాజీ కార్పొరేటర్, నియోజకవర్గంలో సీనియర్ నాయకుడు సాయిబాబ తనకు ఇంచార్జ్‌గా బాధ్యతలు ఇస్తారని ఆశలు పెట్టుకున్నారు. పార్టీలో మొదటి నుంచి ఉన్న తనకు అవకాశం వస్తుందని ఆయన భావిస్తున్నారు.మరోవైపు తెలంగాణ ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ ఇచ్చే కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ ఉంటారన్న అభిప్రాయాలున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీలో పని చేస్తున్న చిర్రా రవీందర్ యాదవ్ కూడా టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. మాజీ కార్పొరేటర్లు నవతా రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ తమకే వస్తుందని చెప్పుకుంటున్నారట. దీంతో తమను నియోజకవర్గంలో నడిపించే నాయకుడు ఎవరనేది తెలియక బీఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో ఉందట. బీఆర్ఎస్ అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తుందో? మిగతా ఆశావహులను ఎక్కడ అడ్జస్ట్ చేస్తారో చూడాలి.

# నిజాం వారసుల ఆస్తులు 10వేల కోట్లు..

హైదరాబాద్, మార్చి 12

హైదరాబాద్‌ను ఏలిన ఆఖరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ వారసుల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న ఆస్తుల యుద్ధం ఇప్పుడు ఒక కీలక మలుపు తిరిగింది. సుమారు 400 మందికి పైగా ఉన్న నిజాం వారసుల మధ్య గతంలో తీవ్రమైన విభేదాలు, కోర్టు కేసులు ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో వారంతా ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చారు. కోర్టు వారికి రూ. పది వేలకోట్ల ఆస్తులపై హక్కులు ఇచ్చింది. ఇప్పుడు వీరంతా ఈ ఆస్తుల్ని పంచుకోనున్నారు.నిజాం మరణం తర్వాత ఆయన అపారమైన సంపదపై హక్కుల కోసం వారసుల మధ్య సుదీర్ఘ పోరాటం సాగింది. అయితే, కాలక్రమేణా న్యాయపోరాటాల వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని గుర్తించిన వారసులు, ఒకే తాటిపైకి వచ్చి చర్చలు జరుపుతున్నారు. తమ వాటాల ప్రకారం ఆస్తిలో భాగం లేదా తగిన పరిహారం తీసుకునేలా ఒక ఫార్ములాను వారు సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఫలక్‌నుమా, చౌమహల్లా వంటి రాజభవనాలు ఈ ఆస్తుల జాబితాలో ఉన్నాయి.నిజాం ఆస్తులు ఆయన వ్యక్తిగతం కావని కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే కోర్టు నిజాం కుటుంబానికే చెందుతాయని స్పష్టం చేయడంతో, ఆస్తుల అమ్మకం, అభివృద్ధిపై ఉన్న చట్టపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ఈ తీర్పు ఆధారంగా వారసులందరికీ వారి వాటాలను పక్కాగా లెక్కగట్టే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా నిజాం ట్రస్టుల పరిధిలో ఉన్న భూములు, భవనాలను విక్రయించి వచ్చే ఆదాయాన్ని అందరికీ సమానంగా పంచే ప్రక్రియ ఇప్పుడు ఊపందుకోనుందిహైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఖరీదైన భూములు, చారిత్రక భవనాల విలువ నేడు వేల కోట్లకు చేరుకుంది. కేవలం ప్యాలెస్‌లు మాత్రమే కాకుండా, వివిధ ప్రాంతాల్లో ఉన్న నిజాం ఆస్తుల విక్రయం ద్వారా వచ్చే నిధులను 400 మందికి పైగా ఉన్న వారసులకు పంపిణీ చేయడం ఒక పెద్ద టాస్క్. అయితే, వారసులందరూ ఏకాభిప్రాయానికి రావడంతో, ఈ పంపిణీ ప్రక్రియలో గందరగోళం తగ్గే అవకాశం ఉంది. నిజాం వారసుల మధ్య కుదిరిన ఈ అవగాహన కేవలం ఆస్తుల పంపిణీకే పరిమితం కాకుండా, నిజాం వారసత్వాన్ని కాపాడటంపై కూడా దృష్టి సారిస్తోంది. చౌమహల్లా వంటి ప్యాలెస్‌లను పర్యాటక కేంద్రాలుగా కొనసాగిస్తూనే, ఇతర వాణిజ్య ఆస్తుల ద్వారా లబ్ధి పొందాలని వారు భావిస్తున్నారు.

# ముస్లీంలను ఓట్ బ్యాంకుగా చూస్తున్న కాంగ్రెస్

సికింద్రాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లీం లను ఓటు బ్యాంకు లా చూస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బుధవారం సాయంత్రం మోండా డివిజన్ లోని ఇస్లామియా మజీద్ లో ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాసం (రోజా) చేపట్టిన ముస్లీం సోదరులకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు నెలరోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు చేపడతారని పేర్కొన్నారు. సాయంత్రం దీక్షలు ముగిసిన అనంతరం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. ఈరోజు ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఆయూబ్, ఆసీఫ్ లను ఆయన అభినందించారు. కేసీఆర్ ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేయడమే కాకుండా, రంజాన్ కిట్ ల క్రింద నూతన దుస్తులను అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా రంజాన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో మసీదు లు, ఈద్గా ల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మౌలానా, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత కూడా కెసిఆర్ ప్రభుత్వానిదేనని వివరించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లీం లను పట్టించుకోవడం లేదని, తమ ప్రభుత్వం అమలు చేసిన అన్ని కార్యక్రమాలు తుంగలో తొక్కిందని విమర్శించారు. ఓట్లను ఉపయోగించుకొని అల్లా దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న అమెరికా, ఇరాన్, ఇరాక్ యుద్ధంతో రానున్న రోజులలో సమస్యలు ఏర్పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా ఇటీవల మాజీద్ లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించగా, కమిటీ సభ్యులు వివరించారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రతిఘటించండి

## - సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి

పరవాడ.(లంకెలపాలెం) అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దాడిని ప్రజలంతా వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో పరవాడ మండలం లంకెలపాలెం జాతీయ రహదారిపై యుద్ధ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఇరాన్ పై ట్రంప్ చేస్తున్న దాడులు అత్యధిక మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ , అమెరికాల సామ్రాజ్యవాద దాడిని ఖండించని కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరిని గని శెట్టి తప్పు పట్టారు. ఇరాన్ మన దేశానికి చిరకాల మిత్ర దేశం. మనకు అవసరమైన మూడు చమురులో అత్యధిక ఈ దేశం నుండి సరఫరా అవుతుంది. అలాంటి దేశంపై జరుగుతున్న ఈ క్రూర దాడులను కనీసం కేంద్ర బిజెపి ప్రభుత్వం ఖండించకపోవడం అమెరికా, ఇజ్రాయిల్ నేతలతో కేంద్ర బిజెపి పెద్దలకు ప్రభుత్వానికి ఉన్న కార్పొరేట్ అనుకూల. మతతత్వ అనుబంధం ప్రధానమైనదిగా కనబడుతుంది అని గని శెట్టి అన్నారు.అమెరికా యుధన్మాదాన్ని నిరసించాలని అన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అని నినాదాలు చేశారు.అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనంలో భాగంగా గత పది రోజులుగా ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా ఇరాన్ పై చేస్తున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు కు తీవ్ర నష్టం కలుగుతుంది అన్నారు, వెంటనే యుద్ధాన్ని ఆపాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. యుద్ధం కారణంగా దేశంలో గ్యాస్ ధరలను కేంద్ర బి జె పి ప్రభుత్వం పెంచిందని, మనదేశంలో హోటల్స్ సంక్షోభంలో చిక్కుకున్నాయి. కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచగా, క్షేత్రస్థాయిలో పిచ్చలవిడిగా జరుగుతున్న బ్లాక్ మార్కెటింగ్ తో హోటల్ యజమానులు దిక్కుతోచని పరిస్థితుల్లో చిక్కుకున్నారు. చిన్న హోటల్ రోడ్డు పక్కన బళ్ళు పై వ్యాపారాలు చేసుకునే వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలకు ఈ యుద్ధం అవకాశం ఇస్తుందని గని శెట్టి అన్నారు.

# సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఫేక్ డాక్టర్..

## పేషెంట్ కు మత్తు ఇంజక్షన్ ఇచ్చి.. పది తులాల బంగారంతో పరార్...

సికింద్రాబాద్ ్, మార్చి 12

యశోద ఆసుపత్రిలో నకిలీ వైద్యుల చేతివాటం బయటపడింది..పేషెంట్ కు ట్రీట్మెంట్ ఇవ్వలంటూ రూం లో వచ్చిన యాప్రాన్ వెసుకున్న ఓ మహిళ..వారి కుటుంబీకులందరిని బయటకు పంపి,పేషేంట్ కు స్పృహ లేకుండా చెసి పది తులాల బంగారం తో ఉడాయించింది..దీంతో విషయం గమనించి పేషేంట్ బంధువులు ఆసుపత్రి యజమన్యనికి ఫిర్యాదు చెయగా..వచ్చిందేవరో తమకు తెలియదంటూ స్పష్టం చెయడంతో మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు..ఓల్డ్ బోయిన్ పల్లి కి చెందిన సుధరాణి అనే మహిళ అనార్యోగంతొ ఆసుపత్రి లో చెరింది.డిశ్చార్జ్ చెసె సమయంలో ..సుధరాణి ఉన్న గదిలోకి ఓ మహిళ యాప్రాన్ వెసుకోని వచ్చింది..పేషేంట్ బంధువులను బయటకు వెళ్ళమంటూ సూచించడంతో వారంత బయటకు వెళ్ళగా..యాప్రాన్ వెసుకోని వచ్చిన మహిళ బయటకు వెళ్ళిన కొద్ది సమయనికి లోపలికి వెళ్ళి చెడగా..సుధరాణి స్పృహ కోల్పోయి ఉంది..వెంటనే యశోద ఆసుపత్రి యజమాన్యం కు ఈ విషయం తెలియజేయగా..తమకు ఎవరు వచ్చారో తెలియదంటూ స్పష్టం చెయడంతో వెంటనే మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు.అయితే యాప్రాన్ లో వచ్చిన మహిళ,నర్సింగ్ స్టాఫ్ రూం లో వెళ్ళి రావడం,అక్కడ సీసీ పుటేజ్ లో ఉండడం తో తెలిసిన వారి పనా,లేక మరేవరైన వచ్చారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చెస్తున్నారు.పది తులాల బంగారం పోయిందంటూ ఫిర్యాదులో పెర్కోన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు బీపీ నాయక్ స్పెషల్ బూస్ట్- గోల్డెన్ ఛాన్స్ : బీపీ నాయక్

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, మార్చి 12: శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటిసారిగా పబ్లిక్ ఎగ్జామ్స్ రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులకు అండగా ఉంటూ, భరోసా కల్పిస్తూ  రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బిపి నాయక్ గారు విద్యార్థులకు లేఖలు రాశారు. ఈ సందర్భంగా మండలంలో పలు పాఠశాలలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వాళ్లలో మనోధైర్యాన్ని నింపారు. పరీక్షలకు పూర్తిగా సంసిద్ధం అయ్యేవిధంగా ఉత్సాహాన్ని నింపారు. కస్తూర్బా విద్యార్థులకు పరీక్ష కిట్ లను అందజేశారు. అడ్వకేట్ మోర్ల వంశీ, చవల రాజేష్, భూక్యా గోపి లతో కలసి బోనకల్ హైస్కూల్, రావినూతల హైస్కూల్, షైన్ హై స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్, కస్తూర్బా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు బాగా రాయాలని, ఒత్తిడికి గురికావద్దని శాంతంగా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ఎండాకాల సమయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ తగినంత నిద్ర ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ఈ పరీక్షలు మీ భవిష్యత్తును నిర్ణయించలేవు కానీ విద్యార్థులు పెట్టే శ్రద్ధ పెట్టిన శ్రమ వారి ఆత్మవిశ్వాసం వారి జీవితాన్ని పూర్తిగా రూపొందిస్తాయని అన్నారు. వంశీ మాట్లాడుతూ ఈ సమయంలో విద్యార్థులు ఒంటరి కాదు వారితోపాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మన తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు పూర్తిచేసి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహిస్తూ బంగారు అవకాశాలను వారి ముందు పెట్టారు. మండలంలో మొదటి మూడు ర్యాంకులు (కనీసం ఒక బాలిక) సాధించిన వారికి బీపీ నాయక్ తో పాటు విమానంలో ప్రయాణించే అవకాశం. మండలంలో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, టాటా కన్సల్టెన్సీ కంపెనీ, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా లాంటి దిగ్గజ కంపెనీల క్యాంపస్ సందర్శన లేదా శ్రీహరికోటలోని ఇస్రో పరిశోధన కేంద్ర సందర్శించే అవకాశాన్ని ఇచ్చారు.

మండలంలో మొదటి పది ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఒక గంటపాటు ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారితో సంభాషించే అవకాశంతోపాటు వారితోపాటు లంచ్ మీటింగ్ ను ఆఫర్ చేశారు. ఈ బంగారు అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ పరీక్షల సమయంలో మొబైల్ వాడకం తగ్గించి పూర్తిగా జాగ్రత్త సబ్జెక్టుల మీద కేంద్రీకరించి గొప్ప విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులు దరఖాస్తు చేసుకోవాలి: సూర్యాపేట ఆర్డిఓ- ఆర్ . వేణు

సూర్యాపేట(భారత్ శక్తి జిల్లా ప్రతినిధి)మార్చి 12:

కొత్త రేషన్ దుకాణాల డీలర్ల కోసం అర్హులైన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలి అని ఆర్డీవో ఆర్ వేణు మాధవరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేటలో 9 మండలాల్లో ఆత్మకూర్ ఎస్ మండలంలో(2) గట్టికల్లు, శెట్టిగూడెం గ్రామం, చివ్వేంల మండలంలో(2) చందుపట్ల గ్రామం, వాల్య తండా, జాజిరెడ్డిగూడెం మండలంలో(1) కొమ్మాల గ్రామం, మోతే మండలంలో(2) నరసింహపురం తుమ్మ గూడెం గ్రామం, నాగారం మండలంలో(1) వర్ధమానుకోట గ్రామం, నూతనకల్ మండలంలో(1) ఎడవెల్లి గ్రామం, సూర్యాపేట మండలంలో (3)ఇమ్మంపేట గ్రామం, సూర్యాపేట పట్టణం, తాళ్లకాంపాడు గ్రామం, తిరుమలగిరి మండలంలో (2)మాలిపురం, తిరుమలగిరి గ్రామం, తుంగతుర్తి మండలం లో(1) రావులపల్లి గ్రామలలో డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.ఖాళీగా ఉన్న 15 కొత్త రేషన్ దుకాణాలకు రేషన్ డీలర్లు ఈనెల16 నుండి ఏప్రిల్ 14 వరకు పదవ తరగతి పాస్ అయి, తమకుల ధ్రువీకరణ సర్టిఫికెట్, 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లందరూ అప్లై చేసుకోవాలని తెలిపారు.



# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న 46 & 47వ వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న - లక్ష్మినారాయణ



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 12: ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులకు ప్రభుత్వం గురువారం కళాభారతీ లో అవగాహన ( శిక్షణ ) కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 46 & 47వ వార్డుల కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న - లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాలు

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, మార్చి 12:

భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) తన "హర్ పేమెంట్ డిజిటల్" మిషన్‌లో భాగంగా, 2026 మార్చి 9 నుంచి మార్చి 15 వరకు 'డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాలను' నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం "సురక్షితమైన డిజిటల్ చెల్లింపులు" అనే థీమ్‌తో, "థోడా ధ్యాన్ సే" (కాస్త జాగ్రత్తగా) అనే సందేశంతో దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలను సురక్షితంగా, విస్తృతగా ప్రోత్సహించడం లక్ష్యంగా  పెట్టుకుంది.

ముఖ్యమైన  అంశాలు

భద్రతకే ప్రథమ ప్రాధాన్యత: డబ్బు పొందేందుకు ఎప్పుడూ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవద్దు లేదా పిన్ ఎంటర్ చేయవద్దు.

క్రెడెన్షియల్స్ గోప్యత: పిన్ లేదా ఓటిపి ని ఎవరితోనూ పంచుకోవద్దు. ఇది మీ డిజిటల్ సంతకం వంటిది.

నమ్మశక్యం కాని ఆఫర్లు: నమ్మలేనంత గొప్పగా అనిపించే ఆఫర్లను ఎప్పుడూ నమ్మవద్దు.

తనిఖీ చేయడం అలవాటుగా మార్చుకోండి: డబ్బు పంపే ముందు గ్రహీత పేరు, నగదు మొత్తం, ఇతర వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయకుండా పంపవద్దు.

ప్రధాన సందేశం:

సురక్షితమైన డిజిటల్ లావాదేవీల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ "డిజిటల్ పేమెంట్ మిత్ర"గా మారాలని ఈ ప్రచారం ప్రోత్సహిస్తోంది.

# గౌడ ప్రజాప్రతినిధుల సన్మానం విజయవంతం చేయాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12 (భారత శక్తి ): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పేరాలకట్టయ్య ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 14న గౌడ కుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు గౌడ యువజన సంఘం నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గునుగంటి కమలాకర్

తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గౌడ కుల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ, సినీ హీరో సుమన్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజేయు జిల్లా అధ్యక్షులు చింతనూరి శ్రీనివాస్, బిజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడి పెల్లి మధు గౌడ్,గౌడ సంఘః జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న, గోప నాయకులు బిక్కు వెంకటేశ్వర్లు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు నలమాస సాయి తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల జోరు.

# -10వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ.



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 13, ( భారత శక్తి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. పట్టణంలోని 10వ వార్డు (కబ్రస్థాన్) పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, ముస్లిం పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ..ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతోనే ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు సాధ్యమయ్యాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యేకు ఉన్న చిత్తశుద్ధికి ఈ పనులే నిదర్శనమని ఆయన కొనియాడారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం అంకితభావంతో కృషి చేస్తుందని చైర్మన్ పేర్కొన్నారు. వార్డుల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డులో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, ముస్లిం పెద్దలు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కమిషనర్‌లను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి, మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గుడిహత్నూర్‌లో ఉద్యోగం పేరుతో మోసం... ఇద్దరు అరెస్ట్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 12(భారత శక్తి) గుడిహత్నూర్ మండలంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నిరుద్యోగ యువతిని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ గురువారం వెల్లడించారు.

పోలీసుల వివరాల ప్రకారం, గుడిహత్నూర్ మండలం సీతగొంది గ్రామానికి చెందిన ఒక యువతిని నిందితులు ఆదివాసీ నాయకులమని చెప్పి, తమకు ఉన్న పరిచయాలతో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికారు. ప్రారంభంలో రూ.1 లక్ష డిమాండ్ చేయగా, బాధితురాలు పేద కుటుంబానికి చెందినదని చెప్పడంతో రూ.50 వేలకే ఒప్పుకున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో బాధితురాలు 2024 ఆగస్టు నెలలో రెండు విడతల్లో ఫోన్‌పే ద్వారా మొత్తం రూ.15,000 నిందితులకు పంపింది. అనంతరం ఉద్యోగం ఇప్పించకుండా ఆమెను తప్పించుకుంటూ వచ్చారని, డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పుడు బెదిరింపులకు కూడా పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది.

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి కొంత నగదు స్వాధీనం చేసుకుని, న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఈ కేసులో నిందితులు ఆత్రం గణపతి అలియాస్ గుణవంత్ (53), తండ్రి రాజు, మావల గ్రామం, ఆదిలాబాద్ జిల్లా మరియు




సలాం వరుణ్ అలియాస్ సలాం ఆరుణ్ కుమార్ (27), తండ్రి దాము, ఆదివాసి స్టూడెంట్ యూనియన్ జిల్లా సెక్రటరీ, రామ్నగర్, ఆదిలాబాద్ పట్టణం అని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో డబ్బులు అడిగే వ్యక్తులను నమ్మవద్దని, ఎవరైనా ఈ విధంగా మోసం చేయడానికి ప్రయత్నిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు. వీరి వల్ల మోసపోయిన బాధితులు ఇంకెవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా జిల్లా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి,12(భారత శక్తి) నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.

ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

# చిన్నారులకు కాటుక ప్రమాదం

**-కంటి ఇన్ఫెక్షన్లకు కారణం కావచ్చు**

**-బాల వైద్య నిపుణురాలు డా నాళం స్వప్న.**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 12 (భారత శక్తి)చిన్న పిల్లలకు కాటుక పెట్టడం ఆరోగ్యపరంగా హానికరమని బాల వైద్య నిపుణురాలు డా. నాళం స్వప్న (ఎంబీబీఎస్, ఎమ్‌డీ పీడియాట్రిక్స్) తెలిపారు. నిర్మల్ పట్టణంలోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆమె మాట్లాడారు.పిల్లలు అందంగా కనిపించాలనే ఉద్దేశంతో చాలా మంది తల్లిదండ్రులు కాటుక పెడుతుంటారని, అయితే కాటుకలో ఉండే కొన్ని పదార్థాలు చిన్నారుల సున్నితమైన కళ్లకు హానికరం కావచ్చని ఆమె పేర్కొన్నారు. దీని వల్ల కంటి ఇన్ఫెక్షన్లు, అలర్జీలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.చిన్నపిల్లలకు కాటుక పెట్టడం అనేది శాస్త్రీయ ఆధారం లేని ఒక మూఢ నమ్మకం మాత్రమేనని, తల్లిదండ్రులు ఈ అలవాటును మానేయాలని డా. స్వప్న సూచించారు. పిల్లల ఆరోగ్యంలో ఏవైనా సమస్యలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.సంప్రదించండి: 9104104108, 8886806661

చిరునామా: స్తూపం ఎదురుగా, డాక్టర్స్ లేన్, నిర్మల్.

## తన భార్యపై ప్రశంసలు కురిపించిన

* అల్లు శిరీష్



టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ తన వివాహం తర్వాత జీవితంలో చోటుచేసుకున్న మార్పులను, వేడుక విశేషాలను పంచుకున్నాడు. తన ప్రియురాలు నయనికను పెళ్లాడిన శిరీష్... వివాహానంతరం ఇచ్చిన మొదటి ఇంటర్వ్యూలో తన భార్యపై ప్రశంసల వర్షం కురిపించాడు. నయనిక చాలా తెలివైనదని, తన కుటుంబ సభ్యులతో చాలా త్వరగా కలిసిపోయిందని సంతోషం వ్యక్తం చేశాడు. గతంలో ఎక్కడికి వెళ్లినా తన ఒక్కడికే ఖర్చు పెట్టుకునేవాడినని, ఇప్పుడు ఇద్దరి బిల్లులు కట్టాల్సి ఉంటుందని సరదాగా వ్యాఖ్యానించాడు. పెళ్లి వేడుకలో తన సోదరుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పోషించిన పాత్ర గురించి శిరీష్ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. ఇంత పెద్ద వేడుకలో చిన్నపాటి పొరపాట్లు జరగడం సహజమని, వాటిని పట్టించుకోకుండా ప్రతి క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించాలని బన్నీ ఇచ్చిన సలహా తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని చెప్పారు. అల్లు అర్జున్ స్వయంగా పెళ్లి పనులన్నీ దగ్గరుండి పర్యవేక్షించాడని, వేడుక ముగిసే వరకు అక్కడే ఉండి అన్ని బాధ్యతలు నెరవేర్చాడని శిరీష్ గుర్తు చేసుకున్నాడు. అంతేకాకుండా, టాలీవుడ్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహం కూడా తన పెళ్లికి కొన్ని రోజుల ముందే జరిగిందని... విజయ్ సొంత పనుల ఒత్తిడిలో ఉండి కూడా తన వివాహ వేడుకకు హాజరై తన స్నేహాన్ని చాటుకున్నారని తెలిపాడు.

## తన తల్లి పాత ఆడియో క్లిప్‌ను బయటకు తీసి, వివాదం సృష్టిస్తున్న వారిపై రష్మిక ఫైర్



నటి రష్మిక మందన్న తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల అత్యంత కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. నటుడు విజయ్ దేవరకొండతో వివాహం జరిగిన కొద్ది రోజులకే, ఎనిమిదేళ్ల క్రితం నాటి తన తల్లి ఆడియో క్లిప్‌ను కావాలనే బయటకు తీసి వివాదం సృష్టించడంపై ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ఎనిమిదేళ్లుగా తనపై జరుగుతున్న వ్యక్తిగత దాడులను మౌనంగా భరించానని, అయితే ఇప్పుడు తన కుటుంబాన్ని కూడా ఇందులోకి లాగడం అన్ని హద్దులను దాటడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరి అనుమతి లేకుండా ప్రైవేట్ సంభాషణలను రికార్డ్ చేయడం, అందులోని కొంత భాగాన్ని మాత్రమే వాడుకుని తప్పుడు అర్థాలు వచ్చేలా ప్రచారం చేయడం తన ప్రైవసీకి భంగం కలిగించడమేనని రష్మిక స్పష్టం చేశారు. వ్యూస్ కోసం ఒకరి గౌరవాన్ని తాకట్టు పెట్టే ధోరణిని ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. తప్పుడు వార్తలు, ఆ ఆడియో క్లిప్‌ను ప్రచారం చేస్తున్న వారికి ఆమె 24 గంటల సమయాన్ని నిర్దేశించారు. ఈ గడువులోగా వాటిని తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని సంబంధిత వ్యక్తులకు, మీడియా సంస్థలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. రష్మిక తీసుకున్న ఈ నిర్ణయం పట్ల సోషల్ మీడియాలో భారీ మద్దతు లభిస్తోంది. సినీ తారల వ్యక్తిగత జీవితాలను సాకుగా చూపి వేధింపులకు గురిచేసే ధోరణికి అడ్డుకట్ట వేయాలని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన శుభ సమయంలో ఇలాంటి వివాదాలు సృష్టించడం అమానుషమని పలువురు సినీ ప్రముఖులు కూడా ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. 2016లో కన్నడ సినిమా 'కిరిక్ పార్టీ' సినిమా సమయంలో రష్మిక, కన్నడ నటుడు రక్షిత్ శెట్టి ప్రేమలో పడ్డారు. 2017లో వీరు నిశ్చితార్థం చేసుకున్నారు. అయితే 2018లో వారు విడిపోయారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఆడియోలో.. ఆ సమయంలో రష్మిక ఎదుర్కొన్న వేధింపుల గురించి ఆమె తల్లి మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఎనిమిదేళ్ల క్రితం నాటి ఈ సంభాషణను, ఇప్పుడు తన పెళ్లి జరిగిన శుభసమయంలో కావాలనే బయటపెట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తన పేరులో తండ్రి పేరును తొలగించిన హీరో విజయ్ కుమారుడు





తమిళ స్టార్ హీరో, టీవీకే పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం ఇప్పుడు కోలీవుడ్‌లో, తమిళనాడు రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. రాజకీయాల్లో బిజీ అవుతున్న తరుణంలోనే ఆయన కుటుంబంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ముఖ్యంగా విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడిగా తన అరంగేట్ర చిత్రం 'సిగ్మా' పనుల్లో బిజీగా ఉన్న జాసన్ సంజయ్... తన తండ్రి విజయ్ పేరును తన పేరు పక్కన నుంచి తొలగించాడు. తాజా సమాచారం ప్రకారం, తన పేరులో తన తండ్రి అక్షరం 'V'ని తొలగించి... 'Jason Sanjay S' గా మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ 'S' అంటే తన తల్లి సంగీత పేరును సూచిస్తుంది. గతంలోనే సోషల్ మీడియాలో తండ్రిని అన్‌ఫాలో చేసిన జాసన్, ఇప్పుడు ఏకంగా తండ్రి పేరునే పక్కన పెట్టడం గమనార్హం. మరోవైపు, విజయ్ భార్య సంగీత విడాకుల కోసం చెంగలపట్టు ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించడం తమిళనాట కలకలం రేపింది. విజయ్ ఒక నటితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని, అది తనను మానసిక వేదనకు గురిచేసిందని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంలో పిల్లలు ఇద్దరూ (జాసన్ సంజయ్, దివ్య సాషా) తల్లికే మద్దతుగా నిలిచినట్లు సమాచారం. తనతో పాటు పిల్లల పోషణ కోసం భృతి చెల్లించాలని, అలాగే తమ నివాసం విషయంలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆమె కోర్టును కోరారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి 2026 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న విజయ్‌కు, ఈ కుటుంబ కలహాలు, విడాకుల వ్యవహారం పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం జాసన్ సంజయ్ తన తల్లికి అండగా ఉంటూనే, తన సినీ కెరీర్‌ను విజయ్‌తో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.

## సినిమా

# ఇంటికొచ్చింది వారిద్దరే



సీనియర్ నటుడు సుమన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. 10 భాషల్లో 700కి పైగా సినిమాలు చేసిన నటుడాయన. అప్పట్లో మోస్ట్ హ్యాండ్‌సమ్ హీరోగా గుర్తింపు పొందిన ఆయన.. చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేష్ వంటి అగ్ర హీరోలకు గట్టి పోటీ ఇచ్చాడు. యాక్షన్ హీరోగా స్థిరపడుతున్న రోజుల్లో ఊహించని విధంగా ఓ కేసులో ఇరుక్కుని, జైలుకు వెళ్లటంతో ఒక్కసారిగా ఆయన జీవితం తలక్రిందులైంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన జైలు జీవితం గురించి మాట్లాడాడు. తనను ఎవరు మోసం చేశారో తనకు తెలుసు అన్నాడు. ఇప్పుడు దాని గురించి తలచుకొని బాధపడటం లేదన్నాడు. జైల్లో ఉన్న ఆరు నెలలు తన లైఫ్ లో భీభత్సమైన టైమ్ అని పేర్కొన్నాడు. ఆ తర్వాత ఒక రోజు నటి సుమలత, మోహన్‌బాబు తన ఇంటికి వచ్చి కలిశారట. 'ఏమీ భయపడకు. నీ స్థానం నీకే ఉంటుంది. శిరిడీ సాయిబాబా ఆశీస్సులతో మళ్లీ సినిమాల్లోకి రావాలి' అని మోహన్ బాబు ధైర్యం చెప్పాడట. చాలా మంది ఫోన్ చేసి పరామర్శించినప్పటికీ.. ఇంటికి వచ్చి మరీ ధైర్యం చెప్పింది మాత్రం వీరిద్దరే అని గుర్తు చేసుకున్నాడు.





# తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో

హర్షిత్ రెడ్డి, స్నేహ జంటగా తెరకెక్కుతున్న సినిమా దీవాన. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మాణంలో శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో బ్యూటిఫుల్ లవ్ స్టోరీగా తెరకెక్కుతుంది దీవాన సినిమా. గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా సమ్మర్ లో రిలీజ్ కానుంది. తాజాగా ఈ సినిమా టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే దీవాన తెలంగాణ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న లవ్ స్టోరీ గా తెలుస్తుంది. చస్తావరా ఆ పిల్లకు అనే డైలాగ్ తో టీజర్ మొదలయి ఒక ప్రేమకథకు సంబంధించిన విజువల్స్ చూపించి చివర్లో ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారు రా పోరీలు అనే డైలాగ్ తో సినిమాపై ఆసక్తి నెలకొల్పారు.





# ముఖ్యమైంది అదే



టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో థ్రిల్స్ ఇచ్చే హీరోలలో అడివి శేష్ ఒకరు. ఆయన సినిమా అంటేనే అందులో ఏదో ఒక కొత్త ప్రయోగం, అదిరిపోయే ట్విస్టులు ఉంటాయని ఆడియన్స్ నమ్ముతారు. ఈ నేపథ్యంలో డెకాయిట్ మూవీతో ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ప్రేమ, నమ్మకద్రోహం, ప్రతీకారం అనే మూడు అంశాల చుట్టు ఈ సినిమా కథ తిరగనుంది. హీరో ఇందులో గతంలో ఎప్పుడూ చూడని విధంగా చాలా రగ్గడ్ అండ్ రా లుక్ లో కనిపించనున్నాడు. మృణాల్ ఠాకూర్ తో ఉన్న కెమిస్ట్రీ, అనురాగ్ కశ్యప్ విలనిజం సినిమాకు ప్రధాన ఆకర్షణలు. ఒక సినిమా ఎంత సంపాదించింది అనే దానికంటే.. ఆ సినిమా ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతి మిగిల్చింది అనేదే ముఖ్యమంటాడు హీరో. ప్రొడ్యూసర్ సేఫ్‌జోన్‌లో ఉండగలిగితే చాలు సినిమా సినిమా సక్సెస్ అయినట్లే. అందుకే డెకాయిట్ ను గొప్ప అనుభూతి ఇచ్చే సినిమాగా తీర్చి దిద్దినట్లు తెలుస్తోంది. మరి ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాలు రాబడుతుం

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కళాభారతి లో సర్పంచ్, కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమం

* **నూతనంగా ఎన్నికైన సర్పంచ్, మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి.**
* **గ్రామాలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి.**
* **భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి పథంలో ముందుండాలి.**






కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) మార్చి 12: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచ్, కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లకు అవగాహన కల్పించేందుకు గురువారం కళాభారతి వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తేది 06 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు అమలు చేయనున్న ఈ కార్యాచరణ ప్రణాళికపై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం "జయ జయ హే తెలంగాణ" గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా 10 థీమ్‌లపై పూర్తి అవగాహన కలిగి గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ తరాలు గుర్తుంచుకునేలా ఉండాలని ఆయన సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పచ్చదనం పెంపు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, విద్యా, ఆరోగ్య సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను స్వచ్ఛంగా, సుస్థిరంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరాలంటే గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్డు ప్రమాదాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశం ప్రారంభంలో ఎమ్ పి డి ఓలు, మున్సిపల్ కమీషనర్ల ద్వారా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి హాజరు నమోదు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) వివరించగా, తాగునీటి సరఫరా, వేసవి కార్యాచరణ ప్రణాళికపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ డబ్ల్యూ ఎస్) వివరణ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం (ఈజిఎస్), ఎస్ ఈ ఆ ర్ పి కార్యక్రమాలు, వనమహోత్సవం, నర్సరీల ఏర్పాటు, పచ్చదనం పెంపు, అలాగే పట్టణ ప్రాంతాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలపై డిఆర్డీఓ వివరించారు. నాణ్యమైన విద్య అందించడం, మధ్యాహ్న భోజన పథకం (ఎమ్ డి ఎమ్) సమర్థవంతమైన అమలు, విద్యార్థుల నమోదు పెంపు, డ్రాపౌట్‌లను తగ్గించే చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షించారు. సంక్షేమ హాస్టళ్లు, నివాస విద్యాసంస్థల పరిస్థితిపై డిఎస్ సిడిఓ వివరాలు అందించారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం ప్రసూతి, శిశు సంరక్షణ, రోగనిరోధకత, వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ప్రభుత్వ వైద్య కళాశాలకు రిఫరల్ విధానం, వెక్టర్ జనిత వ్యాధుల నియంత్రణపై డిఎమ్&హెచ్ఓ, డిసిహెచ్ఓ వివరించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏసిపి నిర్వహించగా, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు సంబంధించిన సిపిఆర్ ప్రదర్శనను డిఎమ్&హెచ్ఓ బృందం నిర్వహించింది. డ్రగ్స్ వినియోగం నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఎక్సైజ్ సూపరింటెండెంట్ వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, అంగన్‌వాడీ కేంద్రాల సేవలు, పోషకాహారం, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, ఎస్ఏఎమ్/ఎమ్ఏఎమ్ కేసుల నిర్వహణపై జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. పంటల వైవిధ్యీకరణ, సౌర వ్యవస్థల ప్రయోజనాలు, నెల ఆరోగ్య కార్డుల జారీ, యూరియా యాప్ వినియోగం, నానో యూరియా ప్రయోజనాలపై జిల్లా వ్యవసాయ అధికారి అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్, ఇతర ఉద్యాన పంటల సాగుపై జిల్లా ఉద్యాన శాఖ అధికారి (డిహెచ్ఎస్ఓ) వివరించగా, పర్యావరణ పరిరక్షణ, అటవీ సంరక్షణపై జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై పీడీ హౌసింగ్ వివరాలు అందించారు. అదనంగా క్రీడలు, యువజన కార్యకలాపాల ప్రోత్సాహంపై జిల్లా యువజన, క్రీడల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పీ చైతన్య, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, చైర్మెన్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పటాన్ చెరువులో అంబరాన్ని అంటిన
# మహిళా దినోత్సవ సంబరాలు

- **పటాన్చెరుకు అధిక సంఖ్యలో తరలి వచ్చిన మహిళలోకం**
* **అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
* **ప్రత్యేక క్యాంపుల ద్వారా హెచ్ పి వి వ్యాక్సిన్ పంపిణీ**
* **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరువు, మార్చి 12 (భారతశక్తి): పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రముఖులచే ఉపన్యాసాలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు అందరిని ఉత్సాహపరిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళా విద్యావంతురాలు అయితే ఒక తరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. సర్వైకల్ క్యాన్సర్ విముక్తి కోసం ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్‌ను బాలికలతో మొదలు మహిళలందరూ వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన పక్షంలో పటాన్చెరు నియోజకవర్గంలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రతి మహిళకు వ్యాక్సిన్ అందిస్తామని హామీ ఇచ్చారు. గత 25 సంవత్సరాలుగా పటాన్చెరు కేంద్రంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆడ కూతురు ఉన్నత చదువులు చదువుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఆధునిక వసతులతో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటిల్లు నుండి అంతరిక్షం వరకు తమ సత్తా చాటుతున్న నేటికీ గృహ హింసకు గురి కావడం బాధాకరమన్నారు. మహిళల పట్ల మార్పు తమ గృహాల నుండే మొదలు కావాలని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల ఆర్థిక సమృద్ధికి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు. ప్రముఖ వైద్యులు, ఎమ్మెల్యే జిఎంఆర్ కోడలు గూడెం కిరణ్మయి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా విజయం వెనుక ఎందరో మహిళల త్యాగం నెలకొని ఉందని తెలిపారు. మహిళ ఆర్థిక అభ్యున్నతి, ఉన్నత అవకాశాలు పొందాలంటే సంపూర్ణ సహకారం అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుటుంబానికి వెన్నెముకగా నిలిచే మహిళ తన ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం విధిగా ఆరోగ్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని కోరారు. అవసరమైన పక్షంలో జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో బాల్యం నుండే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ కవితా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆర్తి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి లు ప్రసంగించారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ముందస్తు ఆరోగ్య రక్షణకు యోగా కీలకం
# కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్



న్యూఢిల్లీ, మార్చి 12 (భారతశక్తి): గత దశాబ్ద కాలంలో, యోగా కేవలం ఒక సాంప్రదాయ ఆరోగ్య పద్ధతిగా మాత్రమే కాక, శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆరోగ్య మార్గంగా గుర్తింపు పొందింది. శాస్త్రీయ పరిశోధనలు, డిజిటల్ ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం ద్వారా యోగాను కేవలం భారతీయ సాంస్కృతిక వారసత్వంగానే కాదు, ప్రజారోగ్యంలో ఒక శక్తివంతమైన సాధనంగా అర్థం చేసుకుంటున్నారని కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) యొక్క సంప్రదాయ వైద్య (యోగా) సహకార కేంద్రంగా 2025-2029 కాలానికి మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా (MDNIY) తిరిగి ఎంపికైంది. ఇది యోగా పరిశోధనలో భారత నాయకత్వాన్ని బలపరుస్తోంది. అంటువ్యాధులు కాని వ్యాధుల నివారణలో యోగా పాత్రను శాస్త్రీయంగా నిరూపించడంలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరిస్తోంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ, ఎయిమ్స్ దిల్లీ వంటి ప్రముఖ సంస్థలతో కలిసి మధుమేహం, ఊబకాయం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలపై సాంకేతిక మార్గదర్శకాలను ఈ కేంద్రం రూపొందిస్తోంది. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా తన పరిశోధనా ల్యాబొరేటరీల ద్వారా యోగా వల్ల కలిగే శారీరక, రసాయన, మానసిక మార్పులను అధ్యయనం చేస్తోంది. వృద్ధాప్యంపై యోగా ప్రభావం, జీవనశైలి వ్యాధుల నియంత్రణపై పరిశోధనలు జరుగుతున్నాయి. ఇది సాంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో అనుసంధానించే ప్రయత్నం. డిజిటల్ వేదికలు యోగాను సామాన్యులకు మరింత చేరువ చేశాయి. 'mYoga' మొబైల్ యాప్, 'YBreak' ప్రోటోకాల్ వంటివి ఇందుకు ఉదాహరణలు. డబ్ల్యూహెచ్ఓ సహకారంతో రూపొందించిన mYoga యాప్‌ను ఇప్పటికే 1.1 లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. అలాగే, పనివేళల్లో 510 నిమిషాల పాటు చేసే 'YBreak' (యోగా బ్రేక్) కార్యక్రమం ద్వారా 33 లక్షల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రయోజనం పొందారు. పరిశోధనల ప్రకారం, క్రమం తప్పకుండా YBreak ప్రాక్టీస్ చేయడం వల్ల కొన్ని వారాల్లోనే ఒత్తిడి 40 శాతం వరకు తగ్గుతున్నట్లు తేలింది. ఇది మానసిక చురుకుదనాన్ని, భావోద్వేగ స్థిరత్వాన్ని పెంచడమే కాకుండా, శరీరంలోని కార్టిసాల్ వంటి హార్మోన్ల స్థాయిల్లో సానుకూల మార్పులను తెస్తుంది. మెడ, భుజాలు, నడుము నొప్పి తగ్గడం, శ్వాస సామర్థ్యం పెరగడం వంటి శారీరక ప్రయోజనాలు కూడా కనిపిస్తున్నాయి. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, ప్రజారోగ్యం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కూడా ఒక మార్గంగా మారుతోంది. సంప్రదాయాన్ని సాంకేతికతతో జోడించడం ద్వారా 'గ్లోబల్ యోగా క్రాంతి'లో భారతదేశం ప్రపంచ నాయకుడిగా ఎదుగుతోంది. జూన్ 21న రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి మార్చి 13 నుంచి 100 రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభమవుతుంది. ఈ వంద రోజులను మన దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడానికి ఒక ప్రేరణగా తీసుకుందాం. యోగాను జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా మనం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడమే కాకుండా, సామాజిక సామరస్యానికి, ప్రపంచ సంక్షేమానికి బాటలు వేయవచ్చు.

# ప్రజాసవే ధ్యేయంగా పని చేయాలి : మంత్రి సీతక్క





ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 12 (భారత శక్తి) : గ్రామాల్లోని సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పని చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు మహిళా, శిశు సంక్షేమ, సెర్ప్, వైద్య ఆరోగ్య, విద్యా, సంక్షేమ శాఖలు, పర్యావరణ, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మార్కెటింగ్, సహకార, పౌర సరఫరాల, మున్సిపల్ (పురపాలక), పంచాయతీ రాజ్, పోలీస్ రవాణా, గృహ నిర్మాణ, విద్యుత్, యువజన, క్రీడా శాఖల పై శిక్షణ తరగతులు నిర్వహించ మహిళా, శిశు సంక్షేమం, వైద్యం పై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ప్రారంభించారు. జిల్లాలోని గ్రామ సర్పంచులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు 12 శాఖలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మధ్యాహ్నం మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. దేశంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలే గ్రామాలను గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాన్ని సొంత ఇంటిలో భావించుకోవాలని, ప్రజా ప్రతినిధులు స్వార్థం కోసం పనిచేయకుండా ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పూర్తిస్థాయిలో సేవలు అందించినప్పుడే ప్రజల గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 6 వందల కోట్ల రూపాయలు గ్రామ పంచాయతీలకు కేటాయించిందని, మరో 12 వందల కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నాయని ఆ నిధులను తీసుకోరావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో ప్రజా ప్రతినిధుల ప్రాతినిద్యం లేకపోయినప్పటికీ గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఒక వెయ్యి మూడు కోట్ల రూపాయలను కేటాయించిందని, ఆనాడు చేసిన పనులకు కొంత మేరకు బిల్లులు చెల్లించగా ప్రస్తుతం 50 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇటీవల సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినప్పటికీ నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 దృష్టిలో ఉంచుకొని సర్పంచులకు, పురపాలక కౌన్సిలర్లకు 12 శాఖలపై అవగాహన కల్పించడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేశామని, శిక్షణలో అవగాహన చేసుకున్న ప్రజాప్రతినిధులు తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తించడానికి తొమ్మిది రకాల అంశాలను పొందుపరచిందని, వాటిని అవగాహన చేసుకుని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా గుర్తింపు పొందడానికి కృషి చేయాలని అన్నారు. ఉత్తమ గ్రామపంచాయతీ కోటి రూపాయలు, మరో రెండు గ్రామపంచాయతీలకు అదనంగా నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందని వివరించారు.

# ప్రత్యేక ప్రణాళికలను అమలు చేద్దాం, ప్రగతిని సాధిద్దాం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 12(భారత శక్తి): "ప్రజాపాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని అమలుచేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రగతిని సాధిద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం, నిర్మల్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో, ఇటీవలి ఎన్నికైన గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు చిన్నారులచే ప్రదర్శింపబడిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వీరికి కలెక్టర్, ఎమ్మెల్యే లు జ్ఞాపికలు అందజేశారు.




ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో 99 రోజుల ప్రత్యేక ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికలో భాగంగా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో ఉన్న అనారోగ్య సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులందరికీ పంచాయతీరాజ్ మున్సిపల్ చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి: నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం గొప్ప విషయం అని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి కృషి చేయాలని. అధికారులు పెండింగ్లో ఉన్న ఫైల్స్ అన్నింటిని 99 రోజుల ప్రణాళికలో భాగంగా పుష్కరించాలని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. ప్రజా సంక్షేమానికై, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అన్నారు. ఇటీవలి స్థానిక సంస్థల్లో ఎన్నికైన వారిలో ఎక్కువ శాతం యువత ఉన్నారని. వీరంతా ఉత్సాహంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని ఆయన తెలిపారు.

* **గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే ముఖ్యపాత్ర: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తనులుగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు గ్రామసభలు నిర్వహిస్తూ, గ్రామంలోని సమస్యలను తెరుసుకొని పరిష్కరించాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా, వారికి పరిపాలన జ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాకు నిధులు తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ ను అభివృద్ధి పథంలో నడిపిన ప్రజాప్రతినిధులను, సన్మానించి అభినందించారు. అధికారులు ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే పెంబి ఆస్పిరేషన్ నుంచి నుంచి ఇన్స్పిరేషన్ వైపు పయనించిందని కొనియాడారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో అద్భుత ప్రగతి కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి, సన్మానించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం శాఖల వారీగా సర్పంచులు ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అప్పాల కావ్య, అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ దత్తాత్రి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్ లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గురుద్వారా రోడ్డు వద్ద ముదబ్బీర్ అలీఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాండ్ ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మతాలకు అతీతంగా పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిట్టా రాజశేఖర్ రెడ్డి,చింతల రవికుమార్,మధు గౌడ్, నవీద్, సంజయ్,కిషోర్ కుమార్ పలువురు భారాస నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, మార్చి 12 (భారత శక్తి):







## మహిళా సున్వాయ్‌కు నేడు శ్రీకారం

మల్కాజిగిరి, మార్చి 12 (భారతశక్తి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న 'మహిళా జన్ సున్వాయ్'లో భాగంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గురువారం ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ లో జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. మహిళల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి ఈ కార్యక్రమం వేదిక కానుంది. జిల్లాలోని మహిళలు తమ సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సమర్పించుకోవచ్చని, వాక్ఇన్ పద్ధతిలో అందే ఫిర్యాదులను కూడా స్వీకరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పాత బాకీ కడితే.. వడ్డీలో 90% పైసలు వాపస్!

* **ఆస్తి పన్నుపై సర్కార్ బంపర్ ఆఫర్**
* **ఈ నెల 31 వరకే గడువు: కమిషనర్ కర్ణన్**

హైదరాబాద్, మార్చి 12 (భారతశక్తి): గ్రేటర్ సిటీలో ఆస్తి పన్ను బకాయిలు ఉన్నవాళ్లకు రాష్ట్ర సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పన్నులను వడ్డీ లేకుండా వసూలు చేసేందుకు 'వన్ టైమ్ సెటిల్మెంట్' (OTS) పథకాన్ని తీసుకొచ్చింది. పాత బకాయిలపై పడిన వడ్డీలో ఏకంగా 90 శాతం రాయితీ ఇస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.




**మార్చి దాటితే చాన్లేదు..**

2025..26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను కట్టని వారు, పాత బాకీలు ఉన్నవారు ఈ నెల 31వ తేదీలోపు చెల్లిస్తేనే ఈ 90 శాతం రాయితీ వర్తిస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. గడువు ముగిశాక పెనాల్టీలు తప్పవని హెచ్చరించారు.

**ఆన్‌లైన్ లోనే కట్టాలి..**

పన్ను వసూళ్లలో పారదర్శకత కోసం కేవలం ఆన్‌లైన్ పేమెంట్లకు మాత్రమే అవకాశం కల్పించారు.

వెబ్‌సైట్: www.ghmc.gov.in
యాప్: MyGHMC
ఇతర మార్గాలు: మీసేవ కేంద్రాలు, సిటిజన్ సర్వీస్ సెంటర్లలోనూ బాకీలు చెల్లించొచ్చు.

నగర ప్రజలు ఈ అవకాశాన్ని వాడుకొని, సకాలంలో పన్నులు కట్టి సిటీ డెవలప్‌మెంట్ కు సహకరించాలని కమిషనర్ కోరారు. ముఖ్య గమనిక: మీ అసలు సమాచారంలో ఉన్న 'My CURE' అనేది హాస్పిటల్ యాప్ పేరులా ఉంది, జీహెచ్ఎంసీకి సంబంధించిన అధికారిక యాప్ పేరు 'MyGHMC'. అందుకే ఇక్కడ మార్చడం జరిగింది.

## మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 12(భారత శక్తి): మహబూబాబాద్ పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, అందులో భాగంగా గత రెండు మూడు రోజుల నుండి జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలలో ఫైల్ల క్లియరెన్స్, సానిటేషన్, కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది, జిల్లా కలెక్టర్ తమ పర్యటనలో భాగంగా మున్సిపల్ కార్యాలయ పరిసరాలను పరిశీలించి ఫైళ్లను వెంటనే క్లియరెన్స్ చేయాలని, అనవసరమైన స్క్రాప్ ను వెంటనే ఖండం చేయాలని, సూచించారు, సుమారు గంటన్నరకు పైగా కార్యాలయంలో ఆమె తనిఖీలు నిర్వహించి స్వయంగా ఫైళ్లను పరిశీలించారు, వివిధ పనుల దరఖాస్తుల నిమిత్తం దరఖాస్తు



చేసుకున్న లబ్ధిదారుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, వారి సమస్యలను సావధానంగా పరిశీలించి వారికి తగిన విధంగా పరిష్కారం చూపాలని తెలిపారు, మున్సిపల్ పరిధిలో అంతర్గత ఫైల్ల క్లియరెన్స్, అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, నగర పరిధిలో ఉన్నటువంటి కాలనీలలో విద్యుత్, త్రాగునీరు సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, సానిటేషన్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఆదేశించారు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలు, ప్రాంతాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసిల్దార్ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## భైంసాలో చట్టం–సువ్యవస్థపై చర్చ

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 12(భారత శక్తి): భైంసా మున్సిపాలిటీ చైర్మన్ దత్తాత్రి మరియు ప్రతినిధి వైస్ చైర్మన్ మిర్జా ఇద్రిస్ బేగ్ నిర్మల్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి. జనకి శర్మిలను భైంసా క్యాంప్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భైంసా పట్టణంలో చట్టం-సువ్యవస్థ పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ స్థానిక సమస్యలపై వారు చర్చించారు. పట్టణంలో ఉన్న పలు సమస్యలను మిర్జా ఇద్రిస్ బేగ్ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి పోలీస్ శాఖ తరపున పూర్తి




సహకారం అందిస్తామని జిల్లా ఎస్పీ జనకి శర్మిల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ అదనపు ఎస్పీ సాయి కిరణ్ కూడా పాల్గొన్నారు.

## నేడే (13 వ తేది) అన్నదాత సుఖీభవ మూడవ విడత మరియు పీఎం కిసాన్ 22 వ విడత నిధులను విడుదల: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

వైఎస్సార్ కడప,మార్చి 12 (భారత శక్తి): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 13 వ తేదీన అన్నదాత సుఖీభవ మూడవ విడత మరియు పీఎం కిసాన్ 22 వ విడత నిధులను విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం మూడవ విడతకి సంబంధించి అర్హుడైన ప్రతి రైతుకి రూ. 4,000/రూపాయలు మరియు పీఎం కిసాన్ 22 వ విడత క్రింద రూ. 2,000/ రూపాయలు వారి ఖాతాలలో జమ అవుతుందన్నారు. గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి



గ్రామం సమీపంలోని మాదాల వారి గూడెం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని విధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ మూడవ విడత క్రింద జిల్లా లో 36 మండలాల్లో 1,94,047 మంది అర్హులైన రైతులకు 77.62 కోట్ల రూపాయలు మరియు పీఎం కిసాన్ 22 వ విడత క్రింద రూ.36.08 కోట్ల మొత్తం 113.70 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమము అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా జరుగునని,అదే విధంగా రైతు సేవ కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా నిధుల విడుదల కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ డీజీపీ రేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు..

హైదరాబాద్, మార్చి 12 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రానికి కొత్త పోలీస్ బాస్ (డీజీపీ) ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఢిల్లీలో జరిగిన యూపీఎస్సీ ఉన్నత స్థాయి కమిటీ భేటీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో కూడిన ప్యానల్‌ను ఖరారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు.

*** యూపీఎస్సీ సిఫార్సు చేసిన ముగ్గురు అధికారులు:**

సీవీ ఆనంద్ (1992 బ్యాచ్): ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న ఆయన, సీనియారిటీలో అందరికంటే ముందున్నారు. మే 2028 వరకు ఆయనకు సర్వీస్ కాలం ఉంది.

వినాయక్ ప్రభాకర్ ఆప్టే (1994 బ్యాచ్): ప్రస్తుతం సెంట్రల్ డిప్యుటేషన్‌లో ఐబీ జాయింట్ డైరెక్టర్‌గా విధుల్లో ఉన్నారు. డాక్టర్ సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్): ప్రస్తుతం హోమ్ గార్డ్స్ అండ్ ట్రైనింగ్ విభాగంలో డీజీగా సేవలు అందిస్తున్నారు. సీనియారిటీ, రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన అనుభవం పరంగా సీవీ ఆనంద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఎక్కువ కాలం కేంద్ర సర్వీసుల్లో ఉండటం, రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనియారిటీకి ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆనంద్‌కే డీజీపీ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటే సౌమ్య మిశ్రా పేరు కూడా పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేస్తూ మరో రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా, ప్రస్తుత డీజీపీ బి. శివధర్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్నారు.

## యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు.. తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు

అమెరికా, మార్చి 12: పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అగ్రరాజ్యం అమెరికాకు చమటలు పట్టిస్తున్నాయి. గత 12 రోజులుగా ఇరాన్‌పై చేస్తున్న దాడులకు అమెరికా మంచినీళ్లలా డబ్బు ఖర్చు చేస్తోంది. యుద్ధం మొదలైన మొదటి ఆరు రోజుల్లోనే డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఏకంగా 11.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. భారత కరెన్సీలో ఇది దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైమాటే. సెనేటర్లతో జరిగిన అంతర్గత సమావేశంలో రక్షణ శాఖ అధికారులు ఈ గణాంకాలను బయటపెట్టారు. గత నెల 28న యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధ సామగ్రిని అమెరికా ప్రయోగించింది. అయితే, క్షేత్రస్థాయిలో వాస్తవ ఖర్చు ఈ అంచనాల కంటే చాలా ఎక్కువగా ఉండొచ్చని సెనేటర్ క్రిస్ కూన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలు కనిపిస్తుండటంతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట మొదలుపెట్టింది. త్వరలోనే మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ వైట్‌హౌస్ కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు పంపనుంది. ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ నిల్వలు నిండుకుంటున్నాయని, ప్రస్తుత యుద్ధం సైనిక శక్తిని మరింత కుంగదీస్తుందని కాంగ్రెస్ సభ్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇంధన సంక్షోభం తలెత్తకుండా చమురు నిల్వలను విడుదల చేసేందుకు కూడా అమెరికా సన్నాహాలు చేస్తోంది.

## 'హర్మ్యూజ్'ను సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు!

ఢిల్లీ, మార్చి 12 (భారత శక్తి): పశ్చిమాసియా యుద్ధ మేఘాల మధ్య అత్యంత ఉత్కంఠ నెలకొన్న హర్మ్యూజ్ జలసంధిని రెండు భారత వాణిజ్య నౌకలు సురక్షితంగా దాటాయని సమాచారం. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మధ్య జరిగిన కీలక చర్చల అనంతరం ఈ సానుకూల పరిణామం చోటుచేసుకుందని తెలుస్తోంది. యుద్ధ ఉద్రిక్తతల వల్ల ఈ జలసంధి గుండా ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారిన తరుణంలో భారత జెండా ఉన్న నౌకలకు ఇరాన్ ప్రభుత్వం ప్రత్యేక భద్రతా భరోసా కల్పించింది. ఈ దౌత్యపరమైన ముందడుగుతో భారత్‌కు అందే ముడి చమురు, ఎరువుల సరఫరాకు ఎదురైన అతిపెద్ద అడ్డంకి తొలగిపోయింది. జైశంకర్ తన ఇరాన్ సహచరుడితో జరిపిన సంప్రదింపుల్లో భారత ఆర్థిక ప్రయోజనాలను, నౌకల భద్రతను ప్రధానంగా ప్రస్తావించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఇరాన్, భారత నౌకలను తమ ఐఆర్ జీసీ దళాలు లక్ష్యంగా చేసుకోబోవని, అవి జలసంధిని దాటేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది.

*** యుద్ధం మొదలైన తర్వాత హర్మ్యూజ్ దాటిన తొలి నౌక..**

ఇరాన్, అమెరికా మరియు ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం మొదలైన తర్వాత హర్మ్యూజ్ జలసంధి దాటి తొలి ముడి చమురు నౌక భారత్‌కు చేరుకుంది. 'హిందుస్థాన్ టైమ్స్' నివేదిక ప్రకారం.. సౌదీ అరేబియా నుంచి ముడి చమురును తీసుకువస్తున్న 'షెన్‌లాంగ్ సూయజ్‌మాక్స్' చమురు ట్యాంకర్ ముంబై పోర్టుకు చేరుకుంది. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఈ వ్యూహాత్మక జలమార్గం గుండా సురక్షితంగా ప్రయాణించిన మొదటి భారతీయ నౌక ఇదే. లైబీరియాలో రిజిస్టరైన ఈ ట్యాంకర్ కు ఒక భారతీయుడు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇది మార్చి 1న రాస్ తనూరా చమురు టెర్మినల్‌లో ముడి చమురును లోడ్ చేసుకుని, రెండు రోజుల తర్వాత తన ప్రయాణాన్ని ప్రారంభించింది. మారిటైమ్ ట్రాకింగ్ సంస్థలు 'లాయిడ్స్ లిస్ట్ ఇంటెలిజెన్స్', 'ట్యాంకర్ ట్రాకర్స్' నివేదికల ప్రకారం.. ఈ నౌక మార్చి 8న హర్మ్యూజ్ జలసంధి లోపల ఉన్నప్పుడు చివరిసారిగా దీని సిగ్నల్ నమోదైంది.

*** డేంజర్ జోన్‌ను దాటేటప్పుడు ఏం చేశారంటే..**

హర్మ్యూజ్ జలసంధిలోకి ప్రవేశించిన తర్వాత ట్యాంకర్ కొద్దిసేపు "డార్క్" మోడ్ లోకి వెళ్లింది. అంటే అది తన ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఏఐఎస్), ట్రాకింగ్ ట్రాన్స్‌పాండర్లను నిలిపివేసింది. ప్రమాదకర ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు శత్రువుల కంటపడకుండా ఉండేందుకు నౌకలు కొన్నిసార్లు ఇలా చేస్తాయని సమాచారం. ప్రమాదకరమైన మార్గాన్ని దాటిన తర్వాత మార్చి 9న ఈ నౌక తిరిగి ట్రాకింగ్ సిస్టమ్స్‌లో కనిపించింది. బుధవారం మధ్యాహ్నం 1 గంటకు ఈ ట్యాంకర్ ముంబై చేరుకుందని పోర్టు అధికారులు తెలిపారు.

## తెలంగాణలో ఒంటిపూట బడులు.. ఈ నెల 15 నుంచి కొత్త వేళలు

హైదరాబాద్, మార్చి 12 (భారత శక్తి): తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పనివేళల్లో మార్పులు చేసింది. ఈ నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు (హాఫ్‌డే స్కూల్స్) నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్ ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట విధానంలోనే నడుస్తాయి. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి. తరగతులు ముగిసిన వెంటనే మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారు. అయితే, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు పరీక్షలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయాల్సి ఉంటుంది. మిగతా రోజుల్లో ఈ కేంద్రాలు కూడా సాధారణ హాఫ్‌డే టైమింగ్స్‌ను పాటిస్తాయి.



## నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజులు... గ్యాస్ బుకింగ్ వ్యవధిపై కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ, మార్చి 12 (భారత శక్తి): దేశంలో నెలకొన్న వంటగ్యాస్ (ఎల్పీజీ) కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్ మధ్య వ్యవధిని 45 రోజులకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణ, నగర ప్రాంతాల్లో మాత్రం 25 రోజుల నిబంధన కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రెండు సిలిండర్ల బుకింగ్ మధ్య 25 రోజుల గ్యాప్ ఉండగా, ఇకపై ఈ నిబంధన కేవలం పట్టణ, నగర ప్రాంతాలకే పరిమితం కానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులు మాత్రం ఒక సిలిండర్ బుక్ చేశాక, తదుపరి సిలిండర్ బుకింగ్ కోసం 45 రోజులు ఆగాల్సి ఉంటుంది. ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ఎల్పీజీ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో దేశంలో గ్యాస్ కొరత తీవ్రమైంది. దీంతో చాలామంది వినియోగదారులు ముందుజాగ్రత్తగా సిలిండర్లను బ్లాక్‌లో నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. ఇదే సమయంలో హైదరాబాద్ సహా పలు నగరాల్లో హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి డిమాండ్ పెరగడంతో కమర్షియల్ సిలిండర్లను ఏజెన్సీలు రెట్టింపు ధరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాగా, గ్రామీణ ప్రాంతాల్లో సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించి, అందరికీ గ్యాస్ అందుబాటులో ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొంది. గ్యాస్ ఉత్పత్తిని పెంచినప్పటికీ, డిమాండ్‌ను నియంత్రించే చర్యల్లో భాగంగానే ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు తెలుస్తోంది.

## రూ.22 వేల పెట్టుబడితో రూ.3.5 లక్షల ఆదాయం

ఢిల్లీ, మార్చి 12 (భారత శక్తి): రూ.22 వేల పెట్టుబడితో నెలకు రూ.3.5 లక్షల ఆదాయం పొందేలా ఒక పెట్టుబడి పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమోట్ చేస్తున్నట్లుగా ప్రసారమవుతున్న వీడియోలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ వీడియో నకిలీదని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తెలిపింది. గత కొంతకాలంగా పెట్టుబడి పథకాల పేరిట సైబర్ మోసగాళ్లు కొత్త కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. అచ్చంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్నట్లుగా డీప్ ఫేక్ వీడియోను సృష్టించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఆ వీడియోల కింద ఇచ్చిన లింక్స్‌పై క్లిక్ చేయాలని సైబర్ నేరగాళ్ళు సూచిస్తున్నారు. వాటిపై క్లిక్ చేస్తే మీ బ్యాంకు ఖాతా ఖాళీ అయ్యే అవకాశముంది. ఈ డీప్ ఫేక్ వీడియోలు వైరల్ అవుతుండటంతో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. అవి ఏఐ జనరేటెడ్ నకిలీ వీడియోలని వెల్లడించింది. ఫేస్‌బుక్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతున్నట్లుగా ఏఐ ద్వారా డిజిటల్‌గా సృష్టించిన ఈ వీడియో పూర్తిగా నకిలీదని తెలిపింది. ప్రధాని మోదీ లేదా ప్రభుత్వం ఇలాంటి ఏ పెట్టుబడి పథకాన్ని ఆమోదించలేదని, ప్రోత్సహించలేదని తెలిపింది. ఇలాంటి పోస్టులతో ఉన్న లింకులపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని, అలాగే మీ వ్యక్తిగత, ఆర్థిక వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించింది. ఏఐ ఆధారిత ఆర్థిక మోసాలకు గురికావొద్దని అప్రమత్తం చేసింది.

### దేశంలోనే తొలి అటానమస్ షిప్ యార్డ్...

## జువ్వలదిన్నెలో శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్






అమరావతి, మార్చి 12 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, రక్షణ రంగాల్లో మరో కీలక ముందడుగు పడింది. దేశ సముద్ర సాంకేతిక సామర్థ్యాలను గణనీయంగా పెంచే దిశగా నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద దేశంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును అభివృద్ధి చేయనుంది. శంకుస్థాపన కార్యక్రమానికి జువ్వలదిన్నె చేరుకున్న మంత్రి లోకేశ్ కు సాగర్ డిఫెన్స్ సంస్థ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ప్రాజెక్ట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం కూటమి ప్రభుత్వం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ సమీపంలో 29.58 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 7.58 ఎకరాల వాటర్ ఫ్రంట్ ల్యాండ్ కూడా ఉండటం విశేషం. మొదటి దశలో సాగర్ డిఫెన్స్ సంస్థ రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుండగా, దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యి మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధనఅభివృద్ధి వంటి కీలక రంగాల్లో ఉపాధి లభిస్తుంది. 2026 నవంబర్ నాటికి ఈ కేంద్రంలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును మొత్తం 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నారు. ఈ కేంద్రం ఏర్పాటుతో బ్లూ ఎకానమీ, మారిటైం ఆవిష్కరణలు బలోపేతం కావడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌ను మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా నిలబెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అంతకుముందు, జిల్లాకు విచ్చేసిన మంత్రి నారా లోకేశ్ కు బోగోలు మండలం కప్పరాలతిప్ప వద్ద నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతి రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, పి.సునీల్ కుమార్, ఎన్. విజయశ్రీ, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎమ్మెల్సీలు, సాగర్ డిఫెన్స్ సీఈవో కెప్టెన్ నికుంజ్ పరాశర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చేతులమీదుగా 'అల్లు సినిమాస్' ప్రారంభం

హైదరాబాద్, మార్చి 12 (భారత శక్తి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్లు కుటుంబానికి చెందిన మల్టీప్లెక్స్ 'అల్లు సినిమాస్'ను ప్రారంభించారు. దీనిని కోకాపేటలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన దివంగత నటుడు అల్లు రామలింగయ్య విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం అల్లు అరవింద్, అల్లు అర్జున్ తదితరులతో కలిసి మల్టీప్లెక్స్‌ను పరిశీలించారు. అల్లు సినిమాస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన కొన్ని విజువల్స్‌ను ప్రదర్శించారు. రేవంత్ రెడ్డికి ఒకవైపు అల్లు అర్జున్, మరోవైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కూర్చున్నారు. భట్టివిక్రమార్క పక్కన అల్లు అరవింద్ కూర్చుని ఈ విజువల్స్‌ను వీక్షించారు. ఈ విజువల్స్ ప్రదర్శిస్తుండగా అల్లు అరవింద్ ఏదో చెప్పగా ముఖ్యమంత్రి సరదాగా నవ్వేశారు. ఆసియాలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్ కలిగిన మల్టీప్లెక్స్‌గా అల్లు సినిమాస్ రూపొందింది. ఈరోజు లాంఛనంగా ప్రారంభమైన ఈ మల్టీప్లెక్స్‌లో ఉగాది సందర్భంగా ఈ నెల 19 నుంచి సినిమాలు ప్రదర్శించనున్నారని తెలుస్తోంది. ఇందులో నాలుగు స్క్రీన్‌లు ఉండగా, స్క్రీన్ 1లో డాల్బీ విజన్ ఉంది. రేపటి నుంచి బుక్ మై షో ద్వారా ఆన్ లైన్ బుకింగ్స్ ఓపెన్ చేయనున్నట్లు అల్లు సినిమాస్ తెలిపింది. తొలుత ధురంధర్ 2, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు సందడి చేయనున్నాయి.

## జిల్లాలను ప్రమోట్ చేయండి... పెట్టుబడులను ఆకర్షించండి

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం కేవలం సంబంధిత శాఖల పనే కాదని, ఇకపై జిల్లా కలెక్టర్లు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడిదారులను గుర్తించి, ఒప్పించి, వారికి అన్ని విధాలా సహకరించేందుకు 'కమిట్‌మెంట్, కన్విన్స్, కోఆపరేట్' అనే 3సీ ఫార్ములాను ఆయన నిర్దేశించారు. పెట్టుబడుల విషయంలో కలెక్టర్ల పనితీరును అంచనా వేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ఆధారంగా ర్యాంకులు ఇస్తామని ప్రకటించారు. అమరావతిలో జరిగిన 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెండో రోజు పెట్టుబడులు, పర్యాటక రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "పెట్టుబడులు వస్తేనే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రజల తలసరి ఆదాయం వృద్ధి చెందుతుంది. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు వేగంగా కార్యరూపం దాల్చేలా చూడాలి. విశాఖ, అమరావతి, తిరుపతి ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతాల ఆర్థికాభివృద్ధి బాధ్యతను ప్రత్యేక అధికారులకు అప్పగించాం. ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులు యుద్ధ ప్రాతిపదికన జరగాలి" అని ఆదేశించారు. ఓర్వకల్లు, కొప్పర్తి వంటి ప్రాంతాలను ప్రధాన పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదని, అమర్ రాజా వంటి సంస్థలను కూడా వేధించి పంపించారని చంద్రబాబు విమర్శించారు. "గతంలో మేం హైదరాబాద్‌ను మోస్ట్ లివబుల్ సిటీగా, పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాం. ఇప్పుడు అదే తరహా ఎకో సిస్టమ్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్నాం" అని వివరించారు.

# హైదరాబాద్‌కు 'మెట్రో' కళ.. 2050 నాటికి 556 కిలోమీటర్లు!

* **రూ. 4 లక్షల కోట్లతో రవాణా 'మహా' ప్లాన్.. ముసిరిన వంతెనలు, స్కైవాక్‌లు**
* **జయేష్ రంజన్ ఆధ్వర్యంలో CMP వర్క్‌షాప్.. ఫ్యూచర్ సిటీకి సరికొత్త బాటలు**

హైదరాబాద్, మార్చి 12 (భారతశక్తి): భాగ్యనగరం రూపురేఖలు మారబోతున్నాయి. ట్రాఫిక్ కష్టాల నుంచి గ్రేటర్ జనానికి విముక్తి కలిగించేలా ప్రభుత్వం భారీ స్కెచ్ వేసింది. 2050 నాటికి హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో *సమగ్ర రవాణా ప్రణాళిక (CMP)*ను సిద్ధం చేసింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో రాబోయే పాతికేళ్ల అవసరాలకు అనుగుణంగా రూ. 4 లక్షల కోట్ల అంచనాతో రూపొందించిన ప్రతిపాదనలను వెల్లడించింది.

* **మెట్రో.. మూడు దశలు.. 556 కిలోమీటర్లు!**

నగర రవాణాకు వెన్నెముకగా నిలిచే మెట్రో రైలును గల్లీ నుంచి గ్లోబల్ లెవల్ వరకు విస్తరించనున్నారు.





* ఫేజ్ 1 (2030 నాటికి): ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్‌ను మరో 258 కిమీలకు పెంచుతారు.
* ఫేజ్ 2 (2040 నాటికి): మెట్రో జాలాన్ని 534 కిలోమీటర్లకు విస్తరిస్తారు.
* ఫైనల్ టచ్ (2050 నాటికి): మొత్తం 556.6 కిలోమీటర్ల మేర మెట్రో కూత వినిపించనుంది.
* MMTS: లోకల్ రైళ్ల నెట్‌వర్క్‌ను కూడా 336.4 కిలోమీటర్లకు పెంచాలని నిర్ణయించారు.

**మూసీపై 29 వంతెనలు.. 120 స్కైవాక్‌లు:**

కేవలం మెట్రో మాత్రమే కాదు, రోడ్డు రవాణాలోనూ సమూల మార్పులు రానున్నాయి. పాదచారుల భద్రతకు పెద్దపీట వేస్తూ అద్భుతమైన మౌలిక వసతులు కల్పించనున్నారు:

* నదీ తీరంలో కొత్త శోభ: మూసీ నదిపై కొత్తగా 29 బ్రిడ్జిలు నిర్మించి ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టనున్నారు.
* జంక్షన్ల వద్ద ఫ్లైఓవర్లు: 75 గ్రేడ్ సెపరేటర్లు, 8 ఎలివేటెడ్ కారిడార్లతో ప్రయాణం సాఫీగా సాగనుంది.
* పాదచారులకు పండగే: ఏకంగా 120 స్కైవాక్‌లు (FOBs) ఏర్పాటు చేసి రోడ్డు దాటే ఇబ్బందులు లేకుండా చేస్తారు.
* రోడ్ల విస్తరణ: 2,847 కిలోమీటర్ల మేర కొత్త రహదారులు, దాదాపు 19 వేల లేన్ కిలోమీటర్ల సామర్థ్యాన్ని పెంచుతారు.

* **'ట్రాన్సిట్ ఫస్ట్'.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టే ముఖ్యం:**

సొంత బండ్లు పక్కన పెట్టి.. జనం పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వైపు రావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం 48 కిలోమీటర్ల పొడవునా ప్రత్యేక బస్సు లేన్లను నిర్మించనున్నారు. మెట్రో స్టేషన్ దిగగానే ఇంటికి వెళ్లేందుకు 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'ని పక్కాగా అమలు చేస్తారు.

హైస్పీడ్ కారిడార్లు: రీజినల్ రింగ్ రోడ్ (RRR) వరకు నగరాన్ని విస్తరించడమే కాకుండా, అమరావతి మరియు బెంగళూరు నగరాలను హైస్పీడ్ రైలు కారిడార్లతో అనుసంధానించాలని అధికారులు యోచిస్తున్నారు.

**నిధుల వేట.. ₹4 లక్షల కోట్లు!**

ఈ భారీ ప్రాజెక్టులన్నీ కార్యరూపం దాల్చాలంటే అక్షరాలా రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడి అవసరమని LEA అసోసియేట్స్ అంచనా వేసింది. హైదరాబాద్‌ను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చేందుకు ఈ ప్లాన్ ఒక మైలురాయి అని సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ ధీమా వ్యక్తం చేశారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**: సుంకరి మల్లేష్**

హైదరాబాద్, మార్చి 12(భారత శక్తి) : అఖిల భారత బీఎంఎస్ అధ్యక్షుడు, ఈపీఎఫ్ఓ సీబీటీ సభ్యుడు సుంకరి మల్లేష్‌ను బీఎంఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై చర్చించారు. సీపీఎస్ రద్దుపై దృష్టి: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (CPS) వల్ల ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని మల్లేష్ పేర్కొన్నారు. స్టాఫింగ్ ప్యాటర్న్ మార్పు: మూడు కార్పొరేషన్ల విభజన నేపథ్యంలో ప్రస్తుత స్టాఫింగ్ ప్యాటర్న్‌ను పునర్వ్యవస్థీకరించాలని సూచించారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు కొత్త నియామకాలు చేపట్టాలని కోరారు. ఉద్యోగుల బదిలీలు: ఉద్యోగుల నుంచి ఐచ్ఛికాలు (Options) స్వీకరించి, కార్పొరేషన్ల వారీగా వారిని బదిలీ చేయాలని స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమ పరిరక్షణే ధ్యేయంగా బీఎంఎస్ పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

బీఎంఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, సీనియర్ నాయకులు జయేందర్, శ్రీధర్, బీఎంఈయూ (బీఎంఎస్) ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు బిక్షపతి, నాగమణి, అడిషనల్ జనరల్ సెక్రటరీ ప్రద్యుమన్, కోశాధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ చెరువు కట్టపై 'నిర్మాణ వ్యర్థాల' తొలగింపు

* **ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమం**

బడంగ్‌పేట్, మార్చి 12 (భారతశక్తి): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో గురువారం నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్థాల (C&D Waste)పై ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పెద్ద చెరువు కట్ట వద్ద ఉన్న రైతు బజార్ సమీపంలో పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు.




**రోడ్లపై వేస్తే చర్యలు తప్పవు**

ఈ సందర్భంగా అధికారులు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. నిర్మాణ వ్యర్థాలను రోడ్లు, ఖాళీ స్థలాలు మరియు చెరువు కట్టల వద్ద పడేయడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా, పురపాలక శాఖ కేటాయించిన వాహనాల ద్వారా రీసైక్లింగ్ ప్లాంట్‌లకు తరలించాలని సూచించారు.

**చెరువుల సంరక్షణ అందరి బాధ్యత**

డిప్యూటీ కమిషనర్ పి. సరస్వతి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని, ముఖ్యంగా జలవనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. "నిర్మాణ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయడం వల్ల కాలుష్యాన్ని తగ్గించవచ్చు. ప్రజలు తమ ఇళ్ల వద్ద వెలువడే వ్యర్థాల తరలింపు కోసం మున్సిపల్ అధికారులను సంప్రదించాలి" అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డి.వైఈఈ (S.W.M) అభినయ్ కుమార్, ఏఈ గంగాప్రసాద్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు నరసింహ, వి. యాదగిరి, ఎస్‌ఎఫ్ఏ మహేందర్ మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాలి

* **జిల్లా అడిషనల్ కలెక్టర్ కే. చంద్రారెడ్డి**

ఎల్బీనగర్, మార్చి 12 (భారత శక్తి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కే. చంద్రారెడ్డి మండల సిబ్బందికి తెలిపారు. గురువారం అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి సరూర్ నగర్ మండలం కార్యాలయానికి విచ్చేసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఆవరణలో ఎలాంటి చెత్త చెదారం లేకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.కాసరా, పహాణి రికార్డు గదిని పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ, కార్యాలయంలో పనిని బట్టి ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు చేయవచ్చని, 99 రోజుల ఈ కార్యక్రమాన్ని ప్రతీ



ఒక్కరూ ప్రజలకు ప్రతిఫలం కలిగేలా చేయాలనీ, కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలంటే మండలానికి గుండె కాయ లాంటి రికార్డు గదిని బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పి. వేణుగోపాల్, నాయబ్ తహసీల్దార్ ఏ. భాను ప్రసాద్, మండల్ ఆర్ఐ సహదేవ్ రెడ్డి, రాంబాబు, రమేష్, రషీద్, అఖిల, నవీన్, రికార్డు అసిస్టెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పున్న నిర్మల జన్మదినాన విద్యార్థులకు పండ్లు నోటు పుస్తకాల పంపిణీ

* **వీఎం హోం పాఠశాలలో పండ్లు, పుస్తకాల పంపిణీ**
* **ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి**

సరూర్‌నగర్, మార్చి 12 (భారతశక్తి): భారత శక్తి : మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మల గణేష్ నేత జన్మదిన వేడుకలు గురువారం సరూర్‌నగర్‌లో ఘనంగా జరిగాయి. ఆడంబరాలకు దూరంగా సామాజిక దృక్పథంతో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా, స్థానిక విక్టోరియా మెమోరియల్ (వీఎం) హోం విద్యార్థులకు పండ్లు, నోట్ పుస్తకాలు మరియు పెన్నులను పంపిణీ చేశారు.

* **రాజకీయాలతో పాటు సేవా నిరతి అవసరం**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో కొనసాగుతూనే సామాజిక బాధ్యతను మరువకుండా పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. పున్న నిర్మల భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

**పెద్దఎత్తున తరలివచ్చిన నేతలు**





కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ తలాటి రమేష్ నేత, ఖిల్లా మైసమ్మ దేవాలయ చైర్మన్ సురేష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి, సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు అకాడమీ కోఆర్డినేటర్ మాధురి, జగన్నాథం, నర్సింగ్, శివప్రసాద్, చంద్రమౌళి, వెంకటేశం, నరేందర్, రమాదేవి, సుజాత తదితరులు పాల్గొని నిర్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళలు సంఘటితమై ముందుకు సాగాలి..



ఎల్బీనగర్, మార్చి 12 (భారత శక్తి): మహిళలు ఐకమత్యంతో సంఘటితమై ముందుకు సాగాలని సరూర్ నగర్ సర్కిల్ 12 డిప్యూటీ కమిషనర్, 13 వ సర్కిల్ ఇంచార్జి బోనగిరి శ్రీనివాస్ సతీమణి బోనగిరి లావణ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పురస్కరించుకొని చైతన్యపురిలోని మాధవరెడ్డి ఫంక్షన్ హాలులో సంతోషిమాత పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓర్పు సహనంతో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. పురుషులకు సమానంగా అన్ని రంగాలలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగడం శుభపరిణామం అన్నారు. అనంతరం మహిళలను సత్కరించారు. డాన్సులు ఉపన్యాసాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ విక్రాంత్ రెడ్డి, జి. సహదేవ్, సైదులు, శిల్ప, పల్లవి చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ కాలనీ మహిళలు, సమాఖ్య సభ్యురాళ్లు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.